వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 26 డిసెంబర్ 2024

# వైభవంగా సరస్వతి దేవి విగ్రహపత్రిష్ట



**బద్వేల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
మండలంలోని స్థానిక గౌరీ శంకర నగర్‌లో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం నేత్రపర్వంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆగమ శాస్త్రక్తంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయలకుంట్ల రాజశేఖర్ దంపతుల ఆధ్వర్యంలో నూతన సరస్వతి దేవి విగ్రహమును ప్రతిష్టిను నిర్వహించారు. ఈ సందర్భంలో బ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి చెప్పలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేసేందుకు తెలంగాణలోని బాసరకు వెళ్లనవసరం లేకుండా స్థానికంగా సదరు కార్యక్రమాన్ని చేసుకునే సౌలభ్యం సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట వలన లభించిందని, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బ్రాహ్మణ సేవా సంఘం యూత్ నాయకుడు పవన్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన ఏర్పాట్లు, ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



తెలంగాణ సీఎం రేవంతరెడ్డిని కలసిన మంత్రి రాంప్రసాదరెడ్డి

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

### గురువారం 33 గ్రామాలలో జరుగనున్న రెవెన్యూ సదస్సులు... డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**
భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జిల్లాలో 33 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ లోని అట్లూరు మండలం నల్లాయపల్లి, బి. కోడూరు మండ్నల పెద్దులపల్లి, బి మఠం మండలం మల్లెపల్లె, బద్వేల్ మండలం ఇమడపురం, కలసపాడు మండలం గోపవరం పల్లి, మైదుకురు మండలం గంజికుంట, పోరుమామిల్ల మండలం చెర్లోపల్లి, SAKN మండలం నరసాపురం, పులివెందుల రెవిన్యూ డివిజన్ లోని చక్రాయపేట మండలం సురభి, లింగాల మండలం కొమ్మనూతల, పులివెందుల మండలం ఉలిమెల (1120007), సింహాద్రిపురం మండలం దుద్దెకుంట, తొండూరు మండలం ఇనగలూరు, వేంపల్లె మండలం ముత్తుకూరు , జు.వి పల్లి మండలం వెల్దుర్తి, అంకిరెడ్డి పల్లి, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ లోని చాపాడు మండలం చిన్నగురవలూరు (1114015), దువ్వూరు మండలం కానగూడూరు, జమ్మలమడుగు మండలం జమ్మలమడుగు (1116003), కొండాపురం మండలంలో దొంకుపల్లి, ముద్దనూరు మండలం కొలవలి, మైలవరం మండలంలో బి . వెంకటాపురం (1102002), పెద్దముడియం మండలం సుద్దపల్లి, ప్రొద్దుటూరు మండలం బొల్లవరం, రాజుపాలెం మండలం చిన్నసెట్టిపల్లె, ఎర్రగుంట్ల మండలం హనుమనగుత్తి, కడప రెవెన్యూ డివిజన్ లోని చెన్నూరు మండలం చెన్నూరు, సి కె దిన్నె మండలం పబ్బాపురం, కడప మండలం నాగరాజు పల్లె, కమలాపురం మండలం కోగటం, సిద్దవటం మండలం షాఖరాజు పల్లి, వల్లూరు మండలం పుత్తచిన్నాయి పల్లి, ఒంటిమిట్ట మండలం ఒంటిమిట్ట గ్రామాల్లో వెరసి మొత్తము 33 గ్రామాలలో గురువారం రెవెన్యూ సదస్సులు జరుగనున్నాయని డిఆర్వో ప్రకటనలో తెలిపారు.

# క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న వైఎస్ జగన్

### పాల్గొన్న విజయమ్మ , వైఎస్ కుటుంబ సభ్యులు
### హాజరైన పలువురు మాజీ ఎమ్మెల్యేలు



**పులివెందుల, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పులివెందుల పట్టణంలోని స్థానిక సి ఎస్ ఐ చర్చిలో నందు వైఎస్ కుటుంబ సభ్యులు ఆనవాయితీగా ప్రతి యేడాది జరిగే క్రిస్మస్ వేడుకలలో పాల్గొంటారు. ఈ యేడాది కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తల్లి వైఎస్ విజయమ్మ, కుటుంబ సభ్యులుతో కలిసి పాల్గొన్నారు. బుధవారం 8.45 గంటల నుండి 11.30 గంటల వరకు తల్లి వైయస్ విజయలక్ష్మి , సతీమణి వైయస్ భారతి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,వైఎస్ ప్రకాష్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్య పథము వైపు నడవాలని, కరుణామయుని ఆశీస్సులు అందరికీ అందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు గడికోట శ్రీకాంత్ రెడ్డి, అంజాద్ భాష, కోరుముట్ల శ్రీనివాసులు, వైయస్ కుటుంబ సభ్యులు వైఎస్ ప్రకాష్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ మోహన్ రెడ్డి, వైఎస్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ప్రజాప్రతినిధులు, చర్చి పాస్టర్స్ పాల్గొన్నారు.

# నీతి నిజాయితీకి, క్రమశిక్షణకు మారుపేరు వీరారెడ్డి

### వీరారెడ్డి ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నారు... వారి ఆశయాలకు అనుగుణంగా విజయమ్మ రితీష్ రెడ్డిలు పనిచేస్తున్నారు... దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి









**బద్వేల్. డిసెంబర్ 25 ప్రభాత వార్త:**
కడప ఉమ్మడి జిల్లాలో వీరారెడ్డి అంటే తెలియని నాయకులంటూ ఎవరు ఉండరు. అయినా నీతి నిజాయితీకి పెట్టింది పేరుగా రాజకీయాలు చేసి ఒక చరిత్ర తిరగరాసారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. దివంగత మాజీ మంత్రి బిజివేముల వీరారెడ్డి 24వ వర్ధంతి వేడుకలు బుధవారం బద్వేల్ పట్టణం శ్రీ బీవీఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఉన్న వీరారెడ్డి ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలోని వీరారెడ్డి కాంస్య విగ్రహానికి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డితో పాటు జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సమన్వయకర్త రితీష్‌రెడ్డిలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ వీరారెడ్డి రాజకీయ ప్రస్థానం పంచాయతీ బోర్డు సభ్యులు నుంచి గ్రామ సర్పంచ్ అయినారు. ఆ తర్వాత పోరుమామిళ్ల సమితి ప్రెసిడెంట్‌గా తొలిదప ఓటమి చెందారు. అక్కడి నుంచి ఎమ్మెల్యేగా, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్‌గా, పోరుమామిళ్ల సమితి ప్రెసిడెంట్గా ఒకేసారి మూడు పదవులు నిర్వర్తించి రాష్ట్రంలోనే ఏకైక ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్నారు. అనంతరం రాష్ట్ర మంత్రిగా ఆయన ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన మూడుసార్లు మంత్రిగా పనిచేశారు. మంత్రిగా ఉండగా మరణించడం విషయం అప్పట్లో రాష్ట్రమంతా ఒక కుదుపు కుదిపేసింది. తెలుగుదేశం పార్టీలో నీతి నిజాయితీలకు వీరారెడ్డి మారుపేరు అని చెప్పాలి. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆయన రాజకీయ జీవితం మొదలవుతుంది. తిరిగి రాత్రి 11 గంటల వరకుతన అనుచరులతో రాజకీయ చర్చలు కొనసాగిస్తుంటారు. రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు ఆయన ధ్యాసంతా బద్వేల్ నియోజకవర్గం అభివృద్ధి పైనే ఉంటుంది. వీరారెడ్డిని దగ్గరగా చూసినవారికి గంభీరంగా కనిపించినా శృతి మెత్తని మనసత్వం వీరారెడ్డిది. ఎవరికైనా మాటిస్తే ఆ పని పూర్తయ్యే వరకు నిద్రపోరు. క్రమశిక్షణకు మారుపేరు వీరారెడ్డి సమయపాలనకు ఎక్కువ విలువ ఇస్తారాయన. బద్వేల్ ప్రాంతానికి సాగు, త్రాగునీరు కావాలని అప్పటి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వద్ద పట్టు పట్టి బ్రహ్మంగారి మఠం సమీపంలో తెలుగు గంగ రిజర్వాయర్ కు శంకుస్థాపన చేయించారు. దివంగత వీరారెడ్డి దయతో జిల్లాలో ఎంతోమంది రాజకీయంగా ఉన్నత పదవులు పొందారు. వీరారెడ్డి వర్ధంతి వేడుకలు ఆయన ఏకైక కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఆయన మనమడు యువ నాయకుడు రితీష్ రెడ్డి తాతకు తగ్గ మనవడిగా ప్రతి ఏటా క్రమం తప్పకుండా వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, వీరారెడ్డి ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆదరణ పొంది వీరారెడ్డి ఆశలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.

### వీరారెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర
### : మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డి

వీరారెడ్డి ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచే ఉన్నారని వారి ఆశలకు అనుగుణంగా పనిచేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, సమన్వయకర్త రితీష్ రెడ్డి అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా వీరారెడ్డి పేరును మరిచిపోకుండా రాజకీయాలు చేసి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామన్నారు. ఇప్పటికే వీరారెడ్డి పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆయన పేరు మీద ఉన్న విద్యాసంస్థల ద్వారా ఎంతో మందికి విద్యను అందిస్తున్నాం. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. వీరితో పాటు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ భర్త డాక్టర్ రవి కుమార్ రెడ్డి, రితీష్ రెడ్డి సతీమణి కైవల్యా రెడ్డి ఉన్నారు.

### వీరారెడ్డికి నివాళులర్పించిన నాయకులు:

జమ్మలమడుగు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు టిడిపి నాయకులు భూపేష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి, బిజెపి జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బొజ్జ రోసన్న, న్యాయవాది ప్రసాద్, టిడిపి అధ్యక్షుడు లింగారెడ్డి, బాలిశెట్టి హరిప్రసాద్, కాంట్రాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఎల్ ఎస్ పి డ్యాం చైర్మన్ ఈగ వెంకట రమణారెడ్డి, డాక్టర్ కొంకల రాంబాబు, వెంగల్ రెడ్డి, కోన సముద్రం నీటి సంఘం చైర్మన్ రామచంద్ర రెడ్డి, రంతు గోపాల్, పార్థసారథి, యనమల సుధాకర్, రాగిమాను ప్రతాప్ కుమార్, కనుమల్లపూడి ప్రసాద్, సీత వెంకటసుబ్బయ్య, ఝాన్సీ, సింగ సాని బుజ్జి, బద్వేలు చిన్నతోము చైర్మన్ కొర్రపాటి సురేంద్ర, పెద్ద తుము వైస్ చైర్మన్ దద్దం వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్లు మేరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఈగ సుబ్బారెడ్డి, ఈగ సుమన్ రెడ్డి, పోకల మల్లేశ్వర్ రెడ్డి, వలవర్తి సాయి రెడ్డి, ఏవో సుధాకర్ రెడ్డి.బాలిశెట్టి వెంకటేశ్వర్లు, తుడిమెళ్ళ వెంకటసుబ్బయ్య, సింగసాని గురు రాజా, జనసేన నాయకులు తుడిమెళ్ళ మురళి, బలిజ సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, లకిడి విజయకుమార్, చిన్ని సుబ్బారావు,కూటమి నేతలు పాల్గొన్నారు.

# వీరారెడ్డికి నివాళులర్పించిన ఎల్ఎస్‌పీ డ్యాం చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి



**బద్వేల్, డిసెంబర్ 25 (ప్రభాతవార్త)**
మాజీ మంత్రివర్యులు బిజీ వేముల వీరారెడ్డి 24వ వర్ధంతి సందర్భంగా వీరారెడ్డి ఘాటు వద్ద ఎల్ ఎస్ పి డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన సేవలను గుర్తించుకొని పలువురికి వీరారెడ్డి ఆదర్శమని రమణారెడ్డి కొనియాడారు. వీరారెడ్డి ఆశయాలకు అనుగుణంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ,యువనేత రితీష్ రెడ్డి కృషి చేస్తూ కార్యకర్తలకు అండగా నిలిచి వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్నారు. నివాళులర్పించిన వారిలో కాంట్రాక్టర్ మేరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఈగ సుబ్బారెడ్డి, ఈగ సుమన్ రెడ్డి ,పోకల మల్లేశ్వర్ రెడ్డి,వనవర్తి సాయి రెడ్డి. సుధాకర్ రెడ్డి, కోన సముద్రం నీటి సంఘం చైర్మన్ రామచంద్రారెడ్డి పలువురు నివాళులర్పించారు.

# వేలకోట్లు ఖర్చు చేసిన దాహార్తిని తీర్చని వైసీపీ సర్కార్

### వారి తప్పును కూటమి ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం
### ఐదేళ్లు పాలించిన సమ్మర్ స్టోరేజ్ లీకేజీలు పూర్చని వైనం
### మున్సిపల్ పరిధిలో త్రాగు నీటి సమస్యలేకుండా చేస్తాం
### తెదేపా నియోజక వర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



**పులివెందుల, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
పులివెందుల నియోజకవర్గం లోని పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో పాడా పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసినా తాగునీటి సమస్యను పరిష్కరించలేకపోయారని, వారు చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కూటమి ప్రభుత్వం రావడం వల్లనే తాగునీటి సమస్య వచ్చిందని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక నగరిగుట్ట రామాలయ సమీపంలో త్రాగునీటి కోసం బోర్ వేస్తున్న సందర్భంగా పూజా కార్యక్రమానికి హాజరైన బీటెక్ రవి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలు పరిపాలన చేసినా కూడా పులివెందుల ప్రాంతంలో అభివృద్ధి శూన్యమని ప్రజల కనీస అవసరాలైన త్రాగునీరు సమస్య కూడా పరిష్కరించలేకపోయారంటే ఏమాత్రం పరిపాలన చేశారో ప్రజలకు అర్థమవుతోంది అన్నారు. కేవలం కమిషన్ కోసం సుందరీకరణ పనులంటూ చేసి కనీస అవసరాలు అయిన మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులను పక్కన పెట్టారన్నారు. గత ఐదు సంవత్సరాల పరిపాలనలో వేలకోట్ల రూపాయలు పాడా నిధుల కింద ఖర్చు చేసి కూడా కనీసం పులివెందుల మున్సిపాలిటీకి త్రాగునీటిని అందించే సమ్మర్ స్టోరేజీ వద్ద లీకేజ్ పనులు కూడా పూర్తి చేయలేకపోయారని కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐదు నెలల్లోనే లీకేజీ పనులను పూర్తి చేశామని, ప్రజా సమస్యలపై మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదే అన్నారు. పట్టణంలోని నగరిగుట్ట రోటరీ పురం, బాకరాపురం తదితర ప్రాంతాలలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రజల నుంచి మా నాయకులకు తెలపడంతో మా పార్టీ నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో కమిషనర్ వెంటనే జనరల్ ఫండ్ కింద బోర్ వేయించడం జరుగుతోందన్నారు. పట్టణంలోని ప్రజల స్థానిక కనీస అవసరాల ను పూర్తి చేయడంలో వైకాప ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు ఐదు సంవత్సరాలు పరిపాలన చేసి తాగునీటి సమస్య తీర్చకపోగా కూటమి ప్రభుత్వంపై మోపడానికి వైకాపా వారికి సిగ్గుండాలి అన్నారు. మీ కుటుంబానికి గత నాలుగు దశాబ్దాలుగా మీ వెన్నంటి ఉన్న ఈ పులివెందుల ప్రాంతానికి మీరు ఇచ్చిన ఘనత ఇదేనా అని ప్రశ్నించారు. ఈ విషయాలను స్థానిక ప్రజలు గమనించాలని ఇప్పటికైనా మార్పు రావాలన్నారు. అభివృద్ధి పేరుతో వారు జేబులు నింపుకున్నారు తప్ప ఈ పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు అన్నారు. మా ప్రభుత్వంలో ఒకదాని తరువాత మరొకటి ప్రాధాన్యతను బట్టి బోర్లు వేసుకుంటూ తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. నియోజకవర్గంలో జలసిరి కార్యక్రమాన్ని కొనసాగించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లగానే ఆ పథకాన్ని కొనసాగించేలా సీఎం ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమన్నారు. పులివెందుల ప్రాంతానికి తాగునీరు అందించేందుకు దృఢమైన సంకల్పంతో మేము ముందుకు వెళ్తున్నామని అందుకు సీఎం కూడా సహకరిస్తున్నందుకు ఆయన కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా , నల్లగారి భాస్కర్ రెడ్డి, ఖాసిం వల్లి, సాయి తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బరువు...రోగాలకు అరువు

### - పలు జబ్బులకు ఒబేసిటి మూలం - ప్రతి ఏడుగురిలో ముగ్గురు యువకులు

**మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**
ప్రస్తుతం మనిషి తనదైనందిన జీవితంలో...వేళా పాల లేని తిండి స్పైసీ ఆహారం తీసుకోవడం విపరీతమైన పనిఒత్తిడి, ప్రశాంతత లేని జీవితం, మారు తున్న జీవనశైలితో రోగాలను అరువుతెచ్చుకొంటున్నాడు. బయట ఏది దొరికితే అది తేనిసి పొట్ట నిం పుతున్నాడు. దానికితోడు శారీరక శ్రమకు దూరంగా ఉంటున్నారు. వీటి అన్నింటి ఫలితంగా అధిక బరువు పెరిగి ఆనారోగ్యం పాలవుతున్నాడు. సాంప్రదాయ వం టకాలకు తిలోదకాలిచ్చి విదేశీ రుచులకు అలవాడుపడి పెద్దలు, పిల్లలు, యువకులు అందరూ ఒబిసిటితో భా దపడుతున్నారని డాక్టర్లు తెలుపుతున్నారు. దీంతో పలు రకాల జబ్బులకు అధికబరువే కారణమవుతోం దని వైద్యులు చెబుతున్నారు. ప్రతి ఏడుగురిలో ము గ్గురు యువకులు, ప్రతినలుగురు విద్యార్థుల్లో ఒకరు అధిక బరువు బారిన పడుతున్నారని ఆందోళన చెం దుతున్నారు. ప్రస్తుతం వారంతా బరువు తగ్గించు కోవడానికి వైద్యులను సంప్రదిస్తున్నారు.

### పలు రకాల జబ్బులకు ఇదే కారణం :

ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 50జబ్బులకు అధిక బరువు కారణం అవుతున్నట్లు డాక్టర్లు నిర్ధారిస్తున్నారు. మధుమేహం, గుండెజబ్బులు, అధిక రక్తపోటు, స్లీప్ అప్నేయా, అర్థ్రైటిస్, జాయింట్‌పెయిన్స్, పక్షవాతం, గాల్‌స్టోన్స్ వ్యదంధ్వ ం, ఆయాసం, నడుంనప్పుడు, కొవ్వుపెరగడం, వంటి పలు సమస్యలు ఒబేసిటితోనే వస్తున్నాయి. ఉండాల్సిన బరువు కంటే ఎక్కువుగా అధిక రక్తాన్ని నెట్టాల్సిన భారం గుండెపై పడుతుందని వైద్యులు స్పష్టంగా వివరిస్తున్నారు. అధిక బరువు మోయలేక కీళ్ళు త్వరగా అరిగిపోయవడంతో నడవలేరని చెబుతున్నారు. దీంతో శారీరక శ్రమ తగ్గి బరువు పెరిగే అవకాశాలు ఎక్కువైపోతాయని డాక్టర్లు చెబుతున్నారు.

# పిన్నవయస్సులో అబ్బురపరిచే సాహసం

### బ్లాక్‌బెల్టు సాధించి కలం బుక్ఆఫ్ రికార్డులో చోటు
### ప్రసంశాపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



**మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**
చిన్నవయస్సు లో అబ్బురపరిచే సాహరం చేసి కరాటేలో బ్లాక్‌బెల్టు సాధిం చి కలం బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకొని అబ్బురపరిచి ఎమ్మెల్యే షాజహాన్‌బాషాచే ప్రసంశాపత్రం, మెడల్, మెమోంటోను అందుకొన్నాడు. పట్టణంలోని మురళి మెడికల్స్ మురళి వనవుడు, డిఎం అభినయ్‌కాంత్, నిరూప కుమారుడైన డిపి హేమంష్(6) కరాటేఓ బ్లాక్‌బెల్టు సాధించి పలు సాహసాలు చేసి వన్‌సైడ్ డాన్ ఎక్సర్ సైజ్‌ను ఒక నిమిషంలోనే 100కు పైగా చేసి రికార్డు కైవసం చేసుకోవడం ప్రసంశనీయమని ఎమ్మెల్యే షాజహా న్‌బాషా కొనియాడారు. తమిళనాడు రాష్ట్రం చెన్నై నుంచి ప్రతిష్టాత్మకమైన కలం బుక్ ఆఫ్ రికార్డ్సు అధికారిక ధృవీకరణ పత్రాన్ని అందుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే క్రీడల్లో అద్భుతమైన చారిత్రా త్మక ప్రదర్శనల నుంచి డిఏ.హేమంష్ ప్రేరణ పొందడం కరాటే గ్రాండు మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్ సేవలను ఎమ్మెల్యే అభినందించారు.

# రూ 1.90 కోట్లు పంపిణీ



**వేంపల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త :**
వేంపల్లెకు చెందిన జరిపిటి రాజా కు టుంబానికి టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ 1.90 కోట్లు క్లెయిమ్ మం జూరు చేసింది. ఈ ఏడాది జరిగిన గణేష్ నిమజ్జనంలో వీరపునాయునిపల్లె మండలం లోని పాలగిరిక్రాస్ వద్ద ఉన్న మొగమూరు వంకలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో వేంపల్లెకు చెందిన జరిపిటి రాజా అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడు జరిపిటి రాజా టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో రూ.1.90 కోట్లు టర్మ్ ఇన్సూరెన్స్ ప్లాను కలిగి ఉ న్నారు. ఈ నేపథ్యంలో మృతి చెందిన జరిపిటి రాజా కుటుంబానికి టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ భీమాను మంజూరు చేసింది. దీంతో కడప బ్రాంచ్ మేనేజర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లీడర్లు నాగమల్లారె డ్డి, శివ ఉమేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేంద్ర రెడ్డిలు కలిసి రాజా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.1.90 కోట్ల చెక్కును అందించారు. రాజా కుటుంబానికి భీమా సొమ్ము వచ్చేందుకు కృషి చేసిన శివ ఉమేష్ రెడ్డిని పలు ప్రజా సంఘాల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు అభినందించారు.

## ట్రాక్టర్ ను డీ కొన్న ద్విచక్ర వాహనం వ్యక్తి మృతి



చిన్నమండెం డిసెంబర్ 25 ప్రభాత వార్త : మండలంలోని కొత్తపల్లి గ్రామం మదనపల్లి రాయచోటి ప్రధాన రహదారిలో రోడ్డువార కురవపల్లి సమీపంలో పెట్రోల్ బంకు వద్ద బుధవారం సాయంత్రం ట్రాక్టర్ ను ద్విచక్ర వాహనం డికొన్న సంఘటనలో సి. రెడ్డెప్పరెడ్డి అనువ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వారి బంధువుల పిర్యాదు మేరకు మిల్ట్రిలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన రెడ్డెప్ప రెడ్డి రాయచోటిలో నివాసం వున్నాడు. అతను దేవగుడిపల్లి గ్రామంలో వివాహానికి వస్తూ అదేసమయంలో రాయచోటి వైపు నుండి ముందు వైపు వెళుతున్న ట్రాక్టర్ ను ప్రమాదవశాత్తు డికొనడం జరిగింది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడం అధిక రక్త స్రావం కావడంతో సంఘటన స్థలంలోనే మరణించాడు. ఈ మేరక కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రయచోటి ఆసుపత్రికి తరలించి నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా వాజపేయి జయంతి వేడుకలు

మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



పట్టణంలో మాజీ ప్రదాని దివంగత నేత అటల్‌బీహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం బిజేపి సీనియర్ నాయకులు డిఆర్ జగదీష్ ఆధ్వర్యంలో కమ్మగడ్డ వీధిలో వాజ్‌పాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా దేశాభివృద్ధికి మాజీ ప్రధాని వాజ్‌పాయ్ చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ వాజ్‌పాయిని ఆధర్శంగా తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా దేశాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల క్రిష్ణమూర్తి, తుర్లా ఆనంద్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శం

### కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్



మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త : క్రీస్తు బోధనలు మావనవాళికి మార్గదర్శం అంటూ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు షేక్ రెడ్డిసాహెబ్ తెలిపారు. బుధవారం ఆయన జేసిఎం చర్చిలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూసిన మార్గంలో నడవడం ద్వారా మానవాళి సుఖ సంతోషాలతో జీవించడం జరుగుతుందన్నారు. ప్రపంచంలోని క్రైస్తవులు అందరూ జీసస్‌ను స్మరిస్తూ సంతోషంగా క్రిస్మస్ పండగ జరుపుకోవడం సంతోషకరమన్నారు. ప్రేమ, దయ, శాంతి, స్వేచ్ఛా మర్గాలను చూపుతూ తన బోధనుల ద్వారా మానవాళికి తెలియజేసిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు.

## కుల దహనం విజయవంతం చేయండి

మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త : భారతీయ అంబేద్కర్ సేన(బాస్) 13వ వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 29న మదనపల్లెలో నిర్వహిస్తున్న కులదహణం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ తెలిపారు. మంగళవారం బాస్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. బాస్ రాష్ట్ర కన్వీనర్ ఉలగనాథన్ గణపతి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ కులదహణం పేరుతో కుల నిర్మూళన చైతన్య సదస్సు ను నిర్వహిస్తున్నామని, బాస్ శ్రేణులతో పాటు కుల నిర్మూళనను కోరుకునే వారందరూ ఈ సభకు విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పోతబోలు రెడ్డప్ప, కేవి.రమణ, దొరస్వామి, నీరుగట్టురమణ, రవిశంకర్, రెడ్డప్ప పాల్గొన్నారు.

## దైవ మానవుడు యేసుక్రీస్తు

కురబలకోట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



క్రీస్తు జననం మానవాళికి మహోదయమని మహబూబాబాద్ కాట్రపల్లెలోని సీయోను ప్రార్థన మందిర దైవ సేవకుడు ఏబినేజర్ పేర్కొన్నారు. క్రిస్మస్ వేడుకలను పురష్కరించుకొని బుధవారం నియోజకవర్గంలోని అంగళ్ళు సియోను ప్రార్థన మందిరంట జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా వాక్యోపదేశం గావించారు. క్రిస్మస్ యావత్ ప్రపంచానికి పర్వదినమన్నారు. దేవుడే మనిషి రూపంలో దైవమానవుడిగా పాపుల రక్షణ కోసం ఈ లోకానికి ఆరుడెంచారన్నారు. ఏసును అనుసరించడమే ఆసలైన క్రిస్మస్ అన్నారు. దేవుని ప్రేమకు క్రిస్మస్ తార్కానమన్నారు. పాపాలు, శాపాల నుంచి క్రిస్తు రక్షిస్తారన్నారు. క్రీస్తు చీకటిలో కాంతి రేపాన్నారు. నిరీక్షణ లేని వారికి భరోసా, మోదుబారిన జీవితాలను చిగురింపచేస్తారన్నారు. ప్రేమ, సంతోషం, శాంతి, సమాదానం, కరుణకు ప్రతి రూపంగా నిలిచారన్నారు. కాంతివంతమైన కరుణాకాంతులే క్రిస్మస్ పరమార్థమనారు. యావత్ ప్రపంచంలో అత్యధికుకు తెలిసిన దేవుడు కూడా యేసుక్రీస్తే అన్నారు. ఆయన బోధనలు నిత్యనూతన మన్నారు. ప్రధాన పాస్టర్ విక్టర్ వేదనాయకమ్, నాతానురెడ్డి, తిమోతి, నెహెన్యా తదితరులు పాల్గొన్నారు. కామూరివారిపల్లె, ఆరోగ్యపురం, కురబలకోట కాలనీ, దాదంవారిపల్లె, తెట్టు, చేనేతనగర్, కంటేవారిపల్లె, పూసావారిపల్లె, తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రామసముద్రం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న వనగానిపల్లెలో ప్రేమ స్వరూపి చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ డాక్టర్ చంద్రకిరణ్ పాల్గొన్నారు. ముందుగా బారీ కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెఇపారు. ఈ సందర్బంగా పాస్టర్ మాట్లాడుతూ దేవుని కుమారునిగా ఏసుప్రభువు జన్మించి ప్రజలను పాపా నుంచి కాపాడి సిలువతో మరణం పొంది ప్రజల కోసం మరలా జన్మించాడన్నారు. ప్రార్థనా మందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ చంద్రకిరణ్, మంజుల కిరణ్, సోమశేఖర్, సంఘం కమిటీ సభ్యుఉ యశ్వంత్, ప్రభుకిరణ్, బద్రి, హరిత, స్వప్న, రామాంజులు, అనూరాధ, లక్ష్మి, ఆది, మార్థమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న రాజంపేటలో జాబ్‌మేళా

రాజంపేట అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త

ఈ నెల 28న రాజంపేట వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఎలాంటి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఐ.టి.ఐ ఎలక్ట్రిషన్, ఫిట్టర్, డ్రాఫ్ట్ మాన్ సివిల్, ప్లంబింగ్, వెల్డింగ్, కార్పెంటర్, ఇంటర్మీడియట్, పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇంటర్వ్యూ కి హాజరయ్యే విద్యార్థుల వయస్సు 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల లోపు వారు అర్హులుఅన్నారు. ఎంపికైన విద్యార్థులకు చెన్నై కాంచీపురం లో మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి, శిక్షణ కాలంలో ఉచిత భోజనము వసతి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్ పూర్తయిన తర్వాత ఎల్ అండ్ టి కంపెనీ వారు అమరావతి, వైజాగ్, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరములలో ఉపాధి కల్పిస్తారని పేర్కొన్నారు. పూర్తి వివరముల కోసం జి.శంకరయ్య( న్యాక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్చార్జ్, 7989733065), పి.మారుతీ రావు, 9492532257, డి.కాంతారావు 8247035161 (ఎల్ అండ్ టి కంపెనీ చెన్నై) నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## గోసువారిపల్లెలో గంగమ్మగుడి ప్రారంభోత్సవం



రామసముద్రం, డిసెంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని మానేవారిపల్లె పంచాయితీలోని గోసువారిపల్లెలో బుధవారం నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తనయుడు జువైద్ అక్బరీ హాజరయ్యారు. ఈ సందర్బంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు కలసి అయనకు శాలువ కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ

## కనీసం సంక్రాంతి నుంచైనా అమలయ్యేనా!



వేంపల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త : గత ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చే దానికి ప్రధాన కారణం సూపర్ 6 హామీలని, ఇందులో ప్రధానమైనది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అని, మహిళలు ఈ హామీని నమ్మి మూకుమ్మడిగా టిడిపి కూటమికి ఓట్లు వేశారని ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎం.తులసి రెడ్డి అన్నారు. వేమ్పల్లిలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు..కూటమి అధికారంలోకి వచ్చింది.. హామీలను విస్మరించింది అన్నారు. కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే హామీని అమలు చేసి మాట మీద నిలబడిందని ఆయన గుర్తు చేసారు. తెలంగాణాలో రేవంత్ రెడ్డి నేతృత్వం లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 3 రోజుల్లోపలే అమలు చేసిందన్నారు. కానీ ఆంధ్ర ప్రదేశ్ లో 6 నెలలు దాటినా అతీగతీ లేదన్నారు. ఇప్పటికే ఉన్నతాధికారుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ కర్నాటక, తెలంగాణా రాష్ట్రాలలో పర్యటించి నివేదిక కూడా ఇచ్చిందని, .నెలకు రూ.250 కోట్లు అదనపు ఖర్చు అవుతుందని, అదనంగా 2వేల బస్సులు కావాలని, 11,500 మంది సిబ్బంది అదనంగా కావాలని ఉన్నతాధికారుల కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. ఆ నివేదికను అమలు చేయకుండా చంద్ర బాబు ప్రభుత్వం మళ్ళీ మంత్రుల కమిటీని నియమించిందని ఆయన దుయ్యబట్టారు. దసరా పోయింది.. దీపావళి పోయింది.. కనీసం వచ్చే సంక్రాంతి నుంచైనా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గొప్ప పరిపాలనాదక్షుడు వాజపేయి

వేంపల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త :



దేశ మాజీ ప్రధానమంత్రి వాజ్ పాయ్ శత జయంతి ఉత్సవాలను బీజేపీ నేతలు వేంపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అందరికి పండ్లు పంపిణి చేసి అన్నదానం చేశారు. ఈ సందర్బంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అటాక్ నుండి కటక్ వరకు స్వర్ణ చతుర్భుజి ఆకారంలో అతిపెద్ద జాతీయ రహదారులు నిర్మించారని అన్నారు. అలాగే మారుమూల గ్రామీణ ప్రాంతాలకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా రహదారులు నిర్మించారని తెలిపారు. అంతే కాకుండా పోక్రాన్ లో అణు పరీక్షలు విజయవంతంగా నిర్వహించి ప్రపంచ దేశాలకు భారతదేశ శక్తి సామర్థ్యాలను తెలియజేశారన్నారు. బీజేపీ పార్టీ మూల సిద్ధాంతమైన అంత్యోదయ స్ఫూర్తితో సమాజంలోని చిట్ట చివరి పౌరునికి అభివృద్ధి ఫలాలు అందాలని, అవినీతి రహిత పాలన అందించారని అన్నారు. వాజ్ పేయ్ స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి చెందిన అగ్రదేశాల సరసన నిలుపుతూ, భారత దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న కృషీవలుడు , అలుపెరుగని శ్రామికుడు మోడీ అని అన్నారు. ప్రధానిగా భాద్యతలు స్వీకరించిన తరువాత దేశంలో దశాబ్దాల కాలంగా ఉన్న ఎన్నో సమస్యలను సామరస్యంగా పరిష్కరించారని తెలిపారు. భారత ప్రభుత్వం వాజ్ పాయ్ జయంతిని సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షురాలు శశికళ, తులసి, శివ, మాధవ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు చౌర్యంపై పోలీసు ఫిర్యాదు



పీలేరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త : విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న వ్యక్తులపై విద్యుత్ శాఖ అధికారులు పీలేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అగ్రహారం పంచాయతీ కమ్మమిట్టపల్లెకు చెందిన కొందరు రైతులు వారి వ్యవసాయ పొలాలకు అడవి పందుల బెడద ఉందని పొలం చుట్టూ విద్యుత్తు తీగలు తీశారు. రాత్రి అయ్యాక లోడు అధికమవడంతో విద్యుత్తు సరఫరా ఆగిపోయింది. దీంతో సంబంధిత లైన్ మెన్ ఎక్కడ విద్యుత్తు ఆగిపోయిందో వెతుక్కుంటూ వెళ్లారు. కమ్మమిట్టపల్లె సమీపంలోని పొలానికి తీసిన విద్యుత్తు తీగలకు చిక్కుకుని అడవి పంది మృతి చెంది ఉండడాన్ని గుర్తించారు. ఇదే విషయమై విద్యుత్ డీఈ చంద్రశేఖర్ రెడ్డి వివరణ కొరగా కమ్మమిట్టపల్లెకు చెందిన కొందరు విద్యుత్తు చౌర్యానికి పాల్పడినట్లు గుర్తించామని, వీరిని గుర్తించి శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి పోలీసు ఫిర్యాదు చేయమని కింది స్థాయి అధికారులను ఆదేశించామని ఆయన వివరించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చాపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా క్రీస్తును ఆరాధించడమే క్రిస్మస్ పండుగ అని తెలియజేయడంతో పాటు, క్రీస్తు సందేశాన్ని వివరించారు. అదేవిధంగా కేకులు కట్ చేసుకొని క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గుంత చియ్యపాడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ మహేష్ యాదవ్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

దువ్వూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



మండల పరిధిలోని క్రైస్తవ సోదరులు బుధవారం క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగ గ్రామాల్లోని చర్చీలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం చర్చీలలో క్రైస్తవ సోదరులు ప్రార్థలను నిర్వహించారు. ఈ సంధర్భంగ ఒకరికొరకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దువ్వూరు, క్రీస్తురాజుపురం, చిన్నసింగన పల్లె, కానగూడూరు, గుడిపాడు తదితర చర్చీలలో క్రైస్తవ సోదరులు ప్రార్థణలు నిర్వహించారు. అనంతరం చర్చీల వద్ద పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.

## జ్యువెలర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా శ్రీనివాసులు

పీలేరు డిసెంబర్ 25 ప్రభాతవార్త :



జువెలర్స్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శిగా పీలేరుకు చెందిన ముచ్చర్ల జ్యువెలర్స్ యజమాని శ్రీనివాసులు (బాబు) ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జ్యువెలరీ అసోషి మేషన్ సమావేశం ఆదివారం తిరుపతి వైస్రాయ్ హోటల్లో జరిగింది. ఈ సందర్బంగా తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల జ్యువెలర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన శ్రీనివాసులు మాట్లడుతూ బంగారు దుకాణాలకు వచ్చే వినియోగ దారుల మధ్య పేద, ధనిక అనే తేడాలు లేకుండా వారిని సంతృప్తి పరచాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అలాగే సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ జువెలర్స్ అసోసియేషన్ కీలక పాత్ర వహించాలని సూచించారు. తాను అటు ప్రభుత్వానికి, ఇటు బంగారు వ్యాపారులకు మధ్య సమన్వయకంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, పుత్తూరు, చిత్తూరు, బి.కొత్తకోట, మదనపల్లి, రాయచోటిజ్యువెలర్స్ అసోసియేషన్స్ పాల్గొన్నాయి.

## పించ కాలువలను పూడ్చితే కఠిన చర్యలు

సుండుపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త, : మండల పరిధిలోని పింఛా ఎడమ, కుడి కాలువలతో పాటు పిల్ల కాలువలను పూడ్చితే కఠిన చర్యలు తప్పవని జల వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుడి కాలువను శివరామపురం దగ్గర ఉన్న 9 తూము పూడ్చివేయడంతో దిగువ ప్రాంతంలోని పొలాలకు నీరు వెళ్లకుండా ఆగిపోయాయని అక్కడ రైతులు తెలియజేయడంతో, ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి కాలువను పూడ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## గ్రామాల్లో చిరుధాన్య విప్లవం



**చేయి చేయి కలిపితే చేతకానిది ఏముంటుంది? వీళ్లదీ అదేమాట. ఐదువేలమంది మహిళలు కాయగూరలు పండించి నగరాలకు ఎగుమతి చేశారు. ఫర్నిచర్ తయారుచేసి పట్టణాలకు పంపించారు. తాజాగా చిరుధాన్యాలని సామాన్యులకు చేరవచేస్తూ ఆరోగ్యానికి పట్టం కడుతున్నారు.** జనగామ జిల్లాలోని కాకతీయ మహిళా సహకార సంఘం ఏం చేసినా అది తోటివారికి స్ఫూర్తినిస్తూనే ఉంది.

కొవిడ్ తరవాత స్టేషన్‌ఘన్‌పూర్ ప్రాంతంలోని పల్లెల్లో ఒక కార్పొరేట్ సంస్థ సర్వే నిర్వహించింది, ఆశ్యర్యంగా ఒక్క తాటికొండ గ్రామంలోనే 600 బిపి, షుగర్ వ్యాధిగ్రస్థులున్నట్లు ఆ సర్వేలో తేలింది. ఈ విషయం తెలుసుకున్న కాకతీయ మహిళా సహకార సంఘం సభ్యులు.. అనారోగ్యం నుంచి కోలుకోవడానికి చికిత్సతో పాటు చిరుధాన్యాలతో స్వీట్లతో సహా అన్ని రకాల వంటలూ చేసుకోవచ్చని ముందుగా తమ సంఘ సభ్యులకే అవగాహన కల్పించారు. ఆ తరవాత నుంచీ మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటిచోట్ల సేంద్రియ పద్ధతుల్లో పండించిన జొన్నలు, రాగులు, సజ్జలను నెలకోసారి లారీల్లో ఘన్‌పూర్ తెప్పించుకుంటున్నారు. సొంతంగా గిర్నీలు, మరమిల్లులు ఏర్పాటు చేసుకుని చిరుధాన్యాలని మర పట్టిస్తున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేసి బయటకన్నా పది రూపాయలు తక్కువకే పిండి, రవ్వ అమ్ముతు న్నారు. ప్రస్తుతం వీరు 75 గ్రామాల్లో ప్రతి నెలా జొన్న, రాగి, సజ్జ పండి, రవ్వలతోపాటు గోధుమలను విక్రయిస్తూ అరోగ్యానికి పట్టం కడుతున్నారు. ఇంతకీ వీళ్ల ప్రయాణం ఎలా ప్రారంభమైందంటే 22 ఏళ్ల నక్రితం గ్రామీణ మహిళల శక్తిని ప్రపంచానికి చాటేందు వెంకటస్వామి స్టేషన్‌ఘన్‌పూర్ మండల కేంద్రంలో 12 మంది సభ్యులతో కాకతీయ మహిళా మాక్స్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేశారు. వీరంతా నెలకు రూ.పది నుంచి రూ.50 వరకు పొదుపు చేస్తూ ఆర్థికంగా బలపడ్డారు. క్రమంగా వీళ్ల పొదుపు కోట్ల రూపాయలకు చేరుకుంది. అలా అలా ఒకరి నుంచి ఒకరు స్ఫూర్తి పొందుతూ 75 ఊళ్లలో 5200 మంది సభ్యులు ఈ సంఘంలో చేరారు. పొదుపు సొమ్ముతో మొదట వీళ్లు ఒక సూపర్ మార్కెట్ ప్రారంభించారు. ఆ తరవాత వ్యాపారంలో చురుకుగా ఉండేందుకు కంప్యూటర్ శిక్షణ తీసుకున్నారు., 2018లో సేంద్రియ కూరగాయలు పండించి హైదరాబాద్‌కు మొత్తంలో ఎగుమతి చేసేవారు. సంఘంలోని ఒంటరి మహిళలువడ్రంగం పనిలో శిక్షణ తీసుకున్నారు. గుమ్మాలు, కిటికీలు, డైనింగ్ టేబుళ్ల కంప్యూటర్ టేబుల్ చేసి ఉపాధి పొందుతున్నారు. అలా అంచెలంచెలుగాఎదుగుతున్న ఈ సంఘం ప్రస్తుతం చిరుధాన్యాల ఉత్పత్తులతోనూ దూసుకెళ్లోంది.

## లిచీతో ఎన్నో ప్రయోజనాలు



**రోడ్డు పక్క బండ్లపై ఎక్కడ చూసినా లిచీ పండ్లు ఎక్కువగా కనిపిస్తున్నాయి కదూ! ఎరుపు, తెలుపు మేళవింపుతో జెల్లీలా కనిపిస్తూ తెగ నోరూరిస్తాయి. మరి తింటున్నారా? ఎందుకంటే.. ఈపండ్లు మనకి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.**

- చినుకులు మొదలయ్యాయి. వాటితోపాటే బోలెడు ఇన్‌ఫెక్షన్లూ పలకరిస్తాయి. వాటి బారిన పడొద్దంటే రోగనిరోధకత పెంచుకోవాల్సిందే. లిచీలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడుతుంది.
- బి విటమిన్లు, ఫ్లావనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. రక్తకణాల ఉత్పత్తికి ఇవి సాయపడతాయి. అందుకే నెలసరి మొదలైన అమ్మాయిలకు వీటిని తప్పక ఇవ్వమంటారు. ఇంకా మాంగనీస్, మెగ్నీషియం, కాపర్, ఐరన్, ఫోలేట్ వంటి ఖనిజలవణాలకు ఇది మంచి వనరు. పైగా రుచీ బాగుంటుంది. అందుకే ప్రెగ్నెన్సీ సమయంలో తప్పక ఇవ్వాల్సిన పండ్లలో వీటినీ ఒకటిగా చెబుతారు.
- వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలోని ఫ్రీరాడికల్స్‌తో పోరాడి, వృద్ధాప్య ఛాయలు త్వరగా దరిచేరకుండా కాపాడతాయి.
- విటమిన్-సి నల్లమచ్చలు, హైపర్ పిగ్మెంటేషన్‌ని తగ్గిస్తుంది. అందుకే స్కిన్‌కేర్ ఉత్పత్తుల్లోనూ దీనికి చోటిస్తారు. పైపూతల కంటే నేరుగా తీసుకోవడం మరింత మేలు కదా! అందుకే తరచూ ఆహారంలో చేర్చుకోండి. పైగా ఈ పండు బరువు తగ్గించడంలోనూ సాయపడుతుంది.
- ఇది మనసుకి చేసే మేలూ ఎంతో! దీని తీయనైన సువాసన అరోమా థెరపీలా పనిచేస్తుందట. విశ్రాంతి భావన కలిగించి, ఒత్తిడిని దూరం చేస్తుందట. అంటే వీటిని తినడం ద్వారా శరీరానికే కాదు.. మనసుకీ మేలు జరిగేలా చేయొచ్చన్న మాట. అయితే ఎంత నచ్చినా వీటినీ పరిమితం గానే తీసుకోవాలి. రోజుకి 7కి మించకుండా తినాలి.

## పిచ్చి బఠాణీలు.. మెచ్చు గుణాలు



**తాజా బఠాణీలు..** ఆకుపచ్చ ముత్యాల్లా ఎంత అందంగా ఉంటాయి కదూ! చూస్తుంటేనే నోట్లో వేసుకోబుద్ధేస్తుంది. బఠాణీలను క్యాలీఫ్లవర్, క్యాబేజ్, బంగాళదుంప, క్యారెట్.. ఇలా దేనితో కలిపి వండినా వాటి రుచి రెట్టింపవుతుంది. బిర్యానీ, కిచిడీల్లో ఇవి గనుక లేకపోతే.. పెద్ద లోటుగానే ఉంటుంది. వీటితో స్వీట్లు, హాట్లు కూడా చేయొచ్చు. సూప్, సలాడ్ రూపంలోనూ సేవించవచ్చు. బఠాణీల్లో ఎన్ని సుగుణాలున్నాయంటే.. ఇవి.. పచ్చిబఠాణీలు ఎర్రరక్త కణాలు వృద్ధిచెందడంలో, శరీరం అంతటికీ ప్రాణవాయువును అందజేయడంలో తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తాయి. బఠాణీలు తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. తరచుగా బఠాణీలు తినేవారికి క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ. వీటిలో ఉన్న సెపోనిన్స్ ద్రవ్యాలు క్యాన్సర్ చేరిన సూక్ష్మ క్రిములను నశింపచేస్తాయి. వీటిల్లో ఉండే కెరొటినాయిడ్స్, జిక్సాంథిన్లు కళ్లకు దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడతాయి. యాంటీఇన్‌ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మధుమేహం, ఉబకాయం, గుండెజబ్బుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లను సైతం నిరోధిస్తాయని పరిశోధనల్లో తేలింది. పీచు, పొటాషియం, ప్రొటీన్లు ఉన్నాయి. మాంసాహారం తినని వాళ్లకి మంచి పోషకాహారం. ఇంత మేలు చేసే బఠాణీలను విస్మరిస్తే ఎలా! తరచూ ఏదో రూపంలో తీసుకుందాం. ఆరోగ్యంగా ఉందాం కానీ అవసరమైన దాని కంటే ఎక్కువగా తింటే మాత్రం అనర్థమేనండోయ్.

## దరఖాస్తు చేసుకోండి

పుల్లంపేట :డిసెంబర్ 25 (ప్రభాతవార్త) మండలంలో వత్తలూరు సెక్టర్‌లో అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖ మండల సూపర్వైజర్ మనమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవసముద్రం అంగన్వాడి సెంటర్‌కు కార్యకర్త ఉద్యోగానికి వినికిడి లోపం ఉన్న వారికి రిజర్వేషన్ చేయడం జరిగింది. ఆయా పోస్టులు దేవసముద్రం, ఆర్‌రాచపల్లి, అనంత సముద్రం, గ్రామాలలో దరఖాస్తు చేసుకోవాలని అందులో కోరారు. దరఖాస్తు చేసుకునే వారికి 21 నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్న వారు మాత్రమే అర్హులని అందులో వివరించారు. ఆ గ్రామ వివాహిత అయి ఉండాలని నిబంధనలలో పేర్కొన్నారు. పదవ తరగతి పాస్ అయిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ జనవరి రెండని అందులో వివరించారు. వివరాలకు నోటిఫికేషన్ గాని సంప్రదించాలన్నారు.


**పాస్‌పోర్టు పోయినది**

దండు.సుధాకర్, తండ్రి.చెంగన్న, పాత చిట్వేలి (గ్రామం), చిట్వేలి (మండలం), అన్నమయ్య(జిల్లా) ఏ.పీ.,ఇంటి నుండి జిరాక్స్ కొరకు చిట్వేలికి ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్ పోర్ట్ నెంబరు: T2411696 పోయినది. దొరికిన వారు 9000222507కు తెలుపగలరు.

**WANTED**

B.tech EEE with Diploma,Oc for the post of Highly Skill 5 రోజుల లోపల APTS Office నందు బాక్స్‌లో వేయగలరు. గడేకుల వెంకటరమణ, నమస్తే బోర్డ్, కడప. సెల్: 9490183662.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలి



ప్రొద్దుటూరుఅర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
రైతులకు, మధ్యతరగతికి, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని సేవ్ పబ్లిక్ సెక్టార్ కన్వీనర్ రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరులో జరిగిన స మావేశంలో కరపత్రాలను పలు సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావే శంలో రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కా ర్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రైతులకు, కర్షకులకు, మధ్యతగతి ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, కరవు పీడిత, వెనుకబడిన ప్రాంతమైన కడపలో బ్యాంకు ఉనికి ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారిందన్నారు. ఇప్పటికే రా యలసీమ ప్రాంతంలో ఉన్న హైకోర్టు, లా యూనివర్సిటీ, ఎంఎస్ఎంఈ కేం ద్రం, గతంలో అనంతపురంనకు రావాల్సిన ఎయిమ్స్‌ను, ఇలాగా ఎన్నో రకా లుగా ఇక్కడి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి రాయలసీమ ప్రాంతాలకు అన్యాయం చేశారని, ఈ ఒరవడిని ఇలా కొనసాగించవద్దని కోరారు. ఈ విష యాలన్నింటినీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, విలీనం తరువాత ఏర్పడ్డ బోయే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయాలని కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ డి విజన్ అధ్యక్షుడు అవధానం శ్రీనివాస్, జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్బర్ భాష, ప్రొద్దుటూరు బ్రాంచ్ సెక్రటరీ నరసింహులు, గ్రంథాలయ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబ్జీ, డెవలప్ మెంట్ ఆఫీసర్స్ యూనియన్ అధ్య క్షుడు రామిరెడ్డి, కార్యదర్శి రాజశేఖర్, ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ డివిజన్ కోశాధికారి కృష్ణ, ఎపిజిబి రాజేష్, జెవివి నాయకులు మురళీగుప్త, చక్రధర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సమతారాజ్య స్థాపనకు భారత రాజ్యాంగం కావాలి



పీలేరు డిసెంబర్ 25 ప్రభాతవార్త ః
ప్రజాసంఘ నాయకులు పల్లం సురేంద్ర అధ్యక్షతన స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు మనుస్మృతి నశించాలి రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినా దాలు చేస్తూ మనుస్మృతి గ్రంధ ప్రతులను దహనం చేశారు. బుధవారం మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మహారాష్ట్రలోని మహద్ పట్టణం చౌదారు చెరువు మంచినీళ్ల పోరాటం సందర్భంగా మనుస్మృతి గ్రం థాన్ని దహనం చేశారు. నేటికీ సరిగ్గా 98సంవత్సరాలు మనుస్మృతిపై నేడు అనేక సైద్ధాంతిక సంఘర్షణలు సాగుతున్నాయి. ప్రాచీన భారత రాజ్యాంగం మనుధర్మ శాస్త్రం అనే వాదనలు సాగుతున్నాయి. ఈ మానసిక చట్టాలు నే టికి ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి కుల,మతాలతో సంబంధం లేని భారతీయులుగా ఒక్కటిగా నిలబడి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి రా జ్యాంగం లేకపోతే సామాజిక న్యాయమనేదే లేదు ప్రజాస్వామ్యానికి చోటే ఉం డదు అందుకే అంబేద్కర్ మనుస్మృతిని దహనం చేసిన ఈరోజున రాజ్యాం గాన్ని రక్షించుకుంటామని ప్రతిఒక్కరూ ప్రతినబూనాలని అదే నేడు దేశ ప్రజ లందరి కర్తవ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారతీయ అంబే డ్కర్ సేన నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, రాష్ట్ర పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య, ఎంఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షు లు మద్దెల అమృత్ తేజ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చీకటి పల్లి సాయి సంపత్, జాతీయ అంబేద్కర్ సేవా సంఘం రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గుండ్లూ రు సదా శివ, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుండ్లూరు రాజేశ్వరి, శ్రీనివాసులు, మషాల్లాహ్ ఆటో యూనియన్ అధ్యక్షులు సయ్యద్ చాన్ బాషా, ఉపాధ్యక్షు లు షేక్ మహబూబ్ బాషా, మేము సైతం సమాజం కోసం వ్యవస్థాపక అధ్య క్షులు షేక్ షాహిన్ షా, మాలమహానాడు దప్పేపల్లి ఆనంద్, మద్దెల బాల గంగాధర్, తుమ్మల రవిచంద్ర, గోగుడు చింత రాజేంద్రబాబు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



పీలేరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త
స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల (మెయిన్) ఆవరణలో బుధవారం పింఛను దారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, పీ లేరు శాఖ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పింఛనుదారులు ఎదుర్కొంటు న్న వివిధ సమస్యలపై వక్తలు, ఆడిటర్ గౌతమ్ మాట్లాడుతూ పింఛనుదారు లందరూ తమ ఆదాయపు పన్ను రిటర్నులను వెంటనే దాఖలు చేయాలని కో రారు. ఇన్కమ్‌టాక్స్ రిటర్న్స్ గురించి తెలిపారు. ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పీలేరు శాఖ అధ్యక్షుడు చంద్రారెడ్డి మాట్లాడుతూ పింఛనుదారుల ఆర్థిక స్థిరత్వానికి ఈ బకాయిలు కీలకం కాబట్టి, పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి, డిఎ బకాయిలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మా నవతా ఛైర్మన్ వంగిమళ్ల రామచంద్ర, సీనియర్ ఉపాధ్యాయ సంఘం నాయ కుడు జి.రాధాకృష్ణ (జీఆర్‌కే) మాట్లాడుతూ పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇ బ్బందులను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరా రు. పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎంప్లాయి హెల్త్ స్కీమ్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని, మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛనుదారులందరూ తమ పెన్షన్‌లను కొనసాగించడానికి జనవరి 1 మరియు ఫిబ్రవరి 28 మధ్య వారి జీవిత ధృవీకరణ పత్రాలను సమర్పించాలని గుర్తు చేశారు. పింఛనుదారులకు సహాయ సహకారాలు అందిస్తున్న, ఆడిటర్ గౌతమ్, 80 సంవత్సరాల దాటి న పించన్ దారులను పూలమాలలతో సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మా నం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి జి.యర్రమరాజు, గౌరవాధ్యక్షుడు సి.నరసింహారెడ్డి, కోశాధికారి పి.కృష్ణయ్య, సభ్యులు బి.సీతారామయ్య, బి.ఆంజనేయులు, పి.రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్థలందు శిక్షణ పొందిన హెల్త్ అసిస్టెంట్లకు తిరిగి విధుల్లోకి తీసుకోవాలి



రాయచోటి డిసెంబర్ 25 ప్రభాతవార్త
రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో 2002 డిఎస్సీ కాంట్రాక్టు పా రామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా మల్టీ పర్ప స్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) ఉద్యోగాల నియామకంలోను, రెగ్యులర్ చేయడంలోను బోగస్ సర్టిఫికేట్లదారులకు అంద లమెక్కించి జెన్యూన్ సర్టిఫికేట్లదారులకు శిలువ వేసిన ప్ర భుత్వవైఖరి మారాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏ సీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విచక్షణతో ఆలోచించి ప్రభుత్వ సంస్థ లందు శిక్షణ పొంది కాంట్రాక్టు ఉద్యోగం సంపాదించి 22 సంవత్సరల సుదీ ర్ఘ కాలంగా సేవలందించిన మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల (మేల్)కు తిరిగి వి ధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమ తులు లేని, విద్యా చట్టం ప్రకారం,ఏపి పబ్లిక్ హెల్త్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ నియమనిబంధనలు పాటించని, బోగస్ సంస్థ పేరుతో అచ్చు వేయించుకొన్న సర్టిఫికేట్లను నిషేధించి, ఏరివేయాలని, అందుకు బాధ్యులైన అధికారులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఏసుప్రభుకు భయపడి ఉండటమే నిజమైన క్రిస్మస్

ప్రొద్దుటూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త



ఏసుప్రభుకు భయపడి ఉండటమే నిజ మైన క్రిస్మస్ అని ఎస్పిజి చర్చి2 ఫాదర్ రెవరెండ్ కోలాటి రాజు అన్నారు బుధ వారం స్థానిక గోకుల్ నగర్ లోని ఎస్పీజీ చర్చి 2 లో ఘనంగా క్రైస్తవ సోదరీ సోద రీమణులు క్రిస్మస్ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏసుప్రభుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్ర పంచంలో ఉన్న మానవులను పరలోక తండ్రి ఏసు ప్రభువు రక్షించాలని వేడు కున్నారు. ప్రపంచ మానవాళి పుట్టుక ముందే ఉనికి ఉందని దేవుడి ఆజ్ఞ ప్రకా రం మానవులను రక్షించేందుకు లోకానికి వచ్చినట్లు బైబిల్ లో చెప్పబడుతుం దన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తాం

సిద్దవటం, డిసెంబరు 25, ప్రభాతవార్త:



మండలంలోని మాధవరం-1 గ్రామం చేనేత కార్మికుల సమస్య లు పరిష్కరించాలని శ్రీ భద్రావతి బావ నారాయణ నూతన సహకా రం సభ్యులు ఆయన దృష్టికి తీసు కెళ్లారు. ఈ సందర్భంగా బుధ వారం ఆయన మాట్లాడుతూ చేనే త కార్మికకుల కుటుంబాల సమస్య లు పరిష్కరిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేత కు టుంబాలపై త్వరలో ఒక నిర్ణయం తీసుకోబోతున్నారని వారికి ఉపాధి కల్పన కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తుందని గత వైసీపీ ప్రభుత్వంలో చేనేత కా ర్మికుల పట్టు విపరీతంగా పెంచి గిట్టుబాటు ధర లేకుండా చేశారని వారి కు టుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్లమెంటు కార్యదర్శి నాగమునిరెడ్డి, చేనేత కార్మికుల కోఆపరేటీవ్ జాయింట్ ప్రెసిడెంట్ రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్య పరిష్కారం.. దారి చూపిన తహసీల్దార్



కలికిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త:
గ్రామంలో 40 సంవత్సరాలుగా దారి సమస్య ఉంది. ప్రభుత్వాలు, అధికా రులు మారుతున్నా గ్రామస్థుల సమస్య పరిష్కారం కాలేదు. స్థానికంగా ఒకరు సమస్య పరిష్కారంలో అడ్డు తగులుతుండడంతో అధికారులు ఏమీ చేయలేక పోయారు. ఇలాంటి సమయంలో గ్రామస్థులు తహసీల్దార్ మహేశ్వరీ భాయ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్య పరిష్కారంలో చొరవ చూపు తో సమస్య పరిష్కరించే వరకు విశ్రమించకుండా తహసీల్దార్ ఈ దీర్ఘకాలిక సమస్యపై దృష్టి సారించారు. సమస్య పరిష్కారంలో ఎదురవుతున్న అవాంత రాలు రికార్డుల పరంగా సాంకేతిక సమస్యను పరిష్కరించారు. పీలేరు ఎమ్మె ల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సహకారంతో అదే విధంగా గ్రామస్థుల సహకారం తో సమస్యను పరిష్కరించి గ్రామస్థులకు గ్రామం నుంచి స్మశాన వాటికకు వె ళ్లేందుకు దారి చూపించారు. తహసీల్దార్ దారి సమస్యను పరిష్కరించిన వెంట నే పీలేరు ఎమ్మెల్యే గ్రామం నుంచి స్మశాన వాటికకు సిమెంటు రోడ్డు ఏర్పాటు కు రూ.5లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో మాజీ సర్పంచ్ షాబుద్దీన్ సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయడంతో దారి సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు ఎమ్మెల్యేకి, తహసీల్దారుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేరణ కరుణ సేవకు ప్రతీక క్రిస్మస్ పండుగ

గాలివీడు, డిసెంబర్ 25(ప్రభాతవార్త):



ప్రేమ కరుణ సేవలకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని ఫాస్టర్ యోహాను పేర్కొ న్నారు. బుధవారం పట్ట ణంలోని కర్మెల్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడు కలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తు తాను నమ్మిన వారి కోసం బలిదానాలకు సైతం వెనుకాడని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ శాంతిమార్గాన్ని అనుసరించి ప్రేమతత్వాన్ని అలవరచుకోవాలని సూచించారు. ఈర్ష ద్వేషాలను పూర్తిగా పక్కన పెట్టాలని పాపాలకు దూరంగా ఉండాలని క్రీ స్తు సూచించిన మార్గాలను అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రత్నం, జయన్న, విశ్వాసులు పాల్గొన్నారు.

## 27న విద్యుత్ చార్జీల పెంపుపై వైసీపీ నిరసన



ప్రొద్దుటూరు డిసెంబర్ 25, ప్రభాతవార్త
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల కాలంలోనే వి ద్యుత్ చార్జీల పెంపుతో 16 వేల కోట్ల ప్రజలపై భారం అవుతుందని అందుకు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 27 న నిరసన కార్యక్రమం చేపట్టినట్లు మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసి న విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయ కులు విద్యుత్ చార్జీలపై మోసపూరితమైన మాటలు చెప్పి అధికారం చేపట్టి ఆ రు నెలల కాలంలోనే విద్యుత్ చార్జీల పెంపుతో 16 వేల కోట్లు ప్రజలపై భారం మోపారని విమర్శించారు. విద్యుత్తు చార్జీల పెంపుకు నిరసనగా వైసీపీ శ్రేణులు మరియు బాధిత ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన ట్లు పేర్కొన్నారు. అనంతరం నిరసన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రా లను ఆయన విడుదల చేశారు. ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్య దర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి నాగేంద్రారెడ్డి భీమునిపల్లి నాగరాజు గోటూరు వెంకటేష్ నల్లదేశి జంగమయ్య పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సిద్దవటం, డిసెంబరు 25, ప్రభాతవార్త:



మండలంలోని భాకరాపేట, సిద్దవటం, ఎస్.రాజంపేట, వెలుగుపల్లి, మోదిన్ సాహెబ్‌పల్లి, నిర్మలగిరి కాలనీ మరికొన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కడప-చెన్నై జాతీయ రహదారి నిర్మలగిరి కాలనీ వద్ద వెలసిన చర్చిలో క్రిస్మస్ ప ండగ సందర్భంగా ఫాదర్ నెల్సన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు యొక్క ఉప సందేశాలు తెలిపారు. సంఘ మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సిరాజుద్దీన్ మాట్లాడుతూ చర్చి చుట్టూ కాంపౌండ్ నిర్మాణానికి రూ.50వేలు ఇస్తామని తెలిపారు. క్రైస్తవ మహిళలకు 300 చీరలు పంపిణీ చేశారు. అనంతరం ఆయనకు చర్చి ఫాదర్ ఘనంగా శాలువాతో సత్కరించారు. వచ్చిన క్రైస్తవ సోదరులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఇమ్మానియేల్, మేము సైతం నిర్వాహకులు అయ్యవారయ్య, అక్కిశెట్టి వెంకటరత్నం, క్రైస్తవ సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై 27న వైఎస్సార్సీపీ పోరుబాట

మైదుకూరు,డిసెంబర్ 25, ప్రభాతవార్త:
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు పెంచిన కరెంట్ చార్జీలపై మైదుకూరులో వైఎస్సార్సీపీ పోరుబాట కార్యక్రమం. విద్యు త్ చార్జీలతో ప్రజలకు షాక్‌లు ఇస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల వ్యతిరేక గళాన్ని వినిపించాల్సిన సమయం ఆసన్నమైందని 27 ఉదయం 9 గంటలకు స్థానిక కడప రోడ్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి నంద్యాల రోడ్డులో ఉన్న డి.ఈ ఆఫీస్ వరకు ర్యాలీ ఉంటుంది. అనంతరం డి.ఈని క లిసి పెంచిన విద్యుత్ చార్జీలపై ప్రజల నిరసనను వినతిపత్రం రూపంలో అందించడం జరుగుతుందని. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధి లోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్త లు, నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

### - చికిత్స పొందుతూ బాలుడు మృతి

ఓబులవారిపల్లె, డిసెంబరు 25, ప్రభాతవార్త:



గత 3 రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్ర మాదంలో ఓబులవారిపల్లె మండలం రెడ్డిపల్లి కట్ట వద్ద బైకును ఆటో ఢీకొనడంతో భార్యాభర్తలు నర సింహులు, సుజాత మృతి చెందిన విషయం తెలి సిందే. వారి కుమార్తె, కుమారుడు తీవ్ర గాయా లతో చికిత్స పొందుతున్నారు. బుధవారం కుమా రుడు బాలమణి చరణ్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాలుడి మృతితో ఇలాంటి దుర్భరమైన జీవితం ఏ ఒక్కరికి రాకూడదని తీవ్రమనోవేదన చెందు తున్నారు. రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని హి తవు పలికారు. రోడ్డు ప్రమాదాలు మద్యం సేవించడం వల్ల అలాగే రోడ్డులో గోతులు ఎక్కువ కావడంతో తరచూ జరుగుతున్నాయని పోలీసులు హెచ్చరిస్తు న్నారు. ఏది ఏమైనా జరగరాని ఘోరం జరిగిపోయిందంటూ బోనగిరి గట్టు గ్రామానికి చెందిన నరసింహులు బంధువులు, వై.కోట గ్రామానికి చెందిన సు జాత బంధువులు బోరున విలపిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు, రవాణా శాఖాధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని వా హనదారులకు అవగాహన కల్పించాలని రోడ్డు మరమ్మతుల కూడా చేయిం చాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రిస్మస్‌ట్రీని చర్చికి అందించిన గుద్దేటి, పోరెడ్డి



ప్రొద్దుటూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త
ప్రొద్దుటూరు మండలం కొత్తపేట గ్రామంలో వైయస్సార్సీపి రాష్ట్ర అదనపు కార్యదర్శి శ్రీ పోరెడ్డి నరసింహారెడ్డి, ఆయన మామ గుద్దేటి వెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రిస్మస్ ట్రీ తయారుచేసి రా మాపురం చర్చి వరకు తీసుకెళ్లే ఆనవాయితీ ఉందని వైసిపి రాష్ట్ర అదనపు కా ర్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. బుధవారం కొత్తపేట గ్రామంలో ఘ నంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్న అనంతరం క్రిస్మస్ ట్రీ ఊరేగింపు రామా పురం చర్చి వరకు నిర్వహించారు. అనంతరం పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడు తూ గత కొన్ని సంవత్సరాలుగా తమ మామ గుద్దేటి వెంకటసుబ్బారెడ్డి స్వ గ్రామమైన కొత్తపేట గ్రామంలోని వారి స్వగృహం నందు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా కేక్ కట్ చేసి గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్న క్రిస్మస్ ట్రీని ఘనంగా ఊరేగిస్తూ రామాపురం చర్చి వద్దకు తీసుకెళ్తామని వివ రించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, పాతకోట బల రామిరెడ్డి, గోనా ప్రభాకర్ రెడ్డి, యాకోబ్, పోరెడ్డి నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దలు చర్చి సంఘ పెద్దలు, క్రైస్తవ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## రైతు సంఘాలను బలోపేతం చేయాలి

రాయచోటి డిసెంబర్ 25 ప్రభాత వార్త



అన్నమయ్య జిల్లా సిపిఐ ఆ ఫీసులో ఏపీ రైతు సంఘం ని యోజకవర్గ మహాసభ రాయచో టి రైతు సంఘం కార్యాల యంలో నిర్వహించబడిన ఈ సమావేశానికి భాస్కర్‌రెడ్డి అధ్య క్షతన జరిగాయి. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ దేశ వ్యక్తుల రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని జరిగే ఉద్యమాలలో రైతులు పాల్గొనాలని ఈ సభ ఉద్దేశ్యము. రైతు రుణాలన్నీ మాఫీ చేసి ప్రభుత్వాలే భరించాలని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రతి మండలాలలో రైతు సంఘాలు బలపరుచుకొని ఆంధ్రీనీవా నుంచి వెలుగేళ్ల ప్రాజెక్టుకు నీరు నింపాలని, అన్న మయ్య జిల్లాలో ఉండబడినటువంటి సమస్యలన్నీ కూడా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని రైతులను ఆత్మహత్యల నుంచి కాపాడే బాధ్యత ఓటమి ప్రభుత్వంపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి పిఎల్ నరసిం హులు ఏరియా కార్యదర్శి సిద్ధిగల శ్రీనివాసులు ఎండపల్లి బాలకృష్ణారెడ్డి భా స్కర్ రెడ్డి లక్ష్మి రెడ్డి రామచంద్రారెడ్డి నాగార్జున రాజు కిషోర్ కుమార్ రాజు రెడ్డయ్య శివారెడ్డి రమణ మరి కొంతమంది రైతులు పాల్గొన్నారు.

## మహాసభలకు భవానీ శంకర్‌కు ఆహ్వానం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త :



ఈ నెల 28,29 తేదీలలో విజయవాడలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు "జాతీయ వాద రచయితల సంఘం కార్యదర్శి "కవి" డా,,భవానీ శం కర్‌కు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి డా,,పూర్ణ చందు నుం చి ఆహ్వానం అందినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభలలో 29 తేదీ ఆది వారం చెరుకూరి రామోజీరావు సభావేదికపై సాహితీ సంస్థల ప్రతినిధుల సద స్సులో ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన జరిగే సభలో వక్తగా పా ల్గొనవలసిందిగా వారు కోరినట్లు భవానీ శంకర్ తెలిపారు.దాదాపు రెండు వేల మంది ప్రతినిధులు పాల్గొనే ఈసభలో ఎన్డబ్ల్యుఏ పక్షాన పాల్గొంటునట్లు తెలి పారు. గతంలో జరిగిన ఐదవ ప్రపంచ తెలుగు మహా సభలలో పాల్గొని తాను రచించిన "భారతీయ హృదయ భాష్యం"శతకమును తెలుగు భాషోద్య మకారులు మాహా సభల అధ్యక్షులు డా,,మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరించి భవానీ శంకర్‌ను ఘనంగా సన్మానించారు.

## వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు

లక్కిరెడ్డిపల్లి; డిసెంబర్ 25, ప్రభాతవార్త
భారతదేశ మాజీ ప్రధానమంత్రి వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు బుధ వారం లక్కిరెడ్డిపల్లి బిజెపి సీనియర్ నాయకులు కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతి పల్లకికి బో యిగానే అనుక్షణం పని చేసిన దార్శనికుడు వాజ్పేయి 21వ శతాబ్దపు ఆకాం క్షలకు ప్రతీక. ఎదురైన అన్ని ఒడుదొడుకులను నిబ్బరంగా భరిస్తూ అద్భుత మైన దార్శనికత ప్రదర్శించారు. చేసే ప్రతి పనిలో, వేసే ప్రతి అడుగులో అ ణువణువునా దేశభక్తి, ఆత్మవిశ్వాసంతో ప్రగతి రథాన్ని ముందుకు నడిపారు. చరిత్రలో తొలిసారిగా 8శాతం వృద్ధిరేటు అంటే ఎలా ఉంటుందో దేశానికి పరి చయం చేసిన ఆయనకు శతజయంతి నిర్వహించడం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర నాయుడు, రెడ్డన్న,మోద్దుల రామచంద్రయ్య,గురు స్వామి రమణ, శ్రీనివాసులు, నారాయణ, మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి చేసిన సేవలు కొనియాడారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డీలర్ల నియామకానికి ధరకాస్తు చేసుకోండి

చిన్నమండెం డిసెంబర్ 25 ప్రభాతవార్త :
మండల పరిధిలో 15 చౌక ధరల దుకాణాలకు శాశ్వత ప్రాతిపదకన డీలర్ల నియామకానికి ఈ నెల 30 వ తేది లోపల ధరకాస్తు చేసుకోవాలని తహసల్దార్ నరసింహులు తెలిపారు.కలిబండ (ఓ సి), చిన్నర్సు పల్లి (ఓ సి), చిన్నమండెం 2 (యస్‌టి మహిళ), చిన్నమండెం మాలపల్లే (ఓసి మహిళ పిడబ్లుబిడి), దేవ గుడి పల్లి(ఓ సి), కొత్తపల్లి (బి సి బి మహిళ), అర్ అండ్ అర్ కాలనీ(ఓ సి), యస్‌ఆర్‌యన్ కాలనీ(ఈడబ్యుయస్ మహిళ), మల్లూరు (ఓ సి),తిమ్మారెడ్డిగారి పల్లి ( బిసిసి), కదిరివాండ్ల పల్లి( యస్‌సీ), గుట్టకిందపల్లి (యస్‌సి మహిళ), కేశపురం( ఓసి మహిళ), రెడ్డిగారి పల్లి(బిసిబి), సి పొలిమేర పల్లి(ఓసి) దుకాణా లకు స్థానికంగా ఉన్న ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణత అయిన 18 నుండి 40 సం వత్సరములు వున్నవారు అర్హులు. ధరకాస్తు దారులకు జనవరి 7 వ తేదీన వ్రాత పరీక్ష వుంటుంది. మరింత సమాచారం కొరకు తహసిల్దార్ కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 25 ప్రభాతవార్త :
ముగ్గురు వ్యక్తులు కొట్టడాన్ని అవమానంగా భావించిన యువకుడు పురు గులమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. బాధితుని కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పుంగనూరు మండలం ఈడిగపల్లెకు చెందిన మునిరాజు కుమారుడు రోహిత్ (24) సెంట్రిం గ్ పనిచేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతను ఆదే గ్రామంకు చెందిన మహే ష్‌కు రూ.60వేలు ఇవ్వాల్సివుంది. అయితే సకాలంలో అప్పుతీర్చలేదని రూ. 60వేలకు వడ్డీ రూ.1.5లక్షలు కలిపి మొత్తం రూ.2.10లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డీ ఇవ్వటానికి రోహిత్ అంగీకరించకపోవటంతో మహేష్, ప్రసాద్, మహేంద్రలు కొట్టారని, దీన్ని అవమానంగా బావించిన రోహిత్ పురుగులమం దు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్టు తెలిపాడు. కుటుంబసభ్యులు రో హిత్‌ను మదనపల్లె ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. పుంగ నూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి జేసీఆర్‌తోనే సాధ్యం



తంబళ్లపల్లె, డిసెంబరు 25, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి టీడీపీ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రా రెడ్డితోనే సాధ్యమని మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి కొనియాడారు. బు ధవారం పరసతోపు పంచాయతీ పులసరంవాండ్లపల్లెకు మాజీ ఎంపీటీసీ చల పతి నాయుడు వేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించి రోడ్డు పని బాగుందని ప్రశంసించారు. తంబళ్లపల్లె మండల అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఖ ర్చు చేయడానికి ఇన్‌ఛార్జి జేసీఆర్ సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఆయన వెంట తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, టీడీపీ సీనియర్ నాయకులు రఘుపతి నాయుడు, అక్కమ్మ చెరువు ఆయకట్టు ఛైర్మన్ కుమార్ నాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ట

తంబళ్లపల్లె, డిసెంబరు 25, ప్రభాతవార్త:



గోపిదిన్నె పంచాయతీ బళ్లాపురం పల్లె తారకరామ నగర్‌లో నూతనం గా నిర్మించిన వినాయక విగ్రహ ప్ర తిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వేద పండి తులు ఆలయ శిఖర, గోపురశిఖర కలశ స్థాపన, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య మేళనం, రక్షాస్తోత్రం, ఆచార్యదివృత్తిక వరణం, గణపతి హోమం, వాస్తు హో మం, రక్షోజ్ఞ హోమం, విగ్రహ జలాదివాసం, మహా మంగళహారతి కార్యక్రమా లు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన ఇన్‌ఛార్జి సాయినాథ్, మండల టీ డీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, నరసింహులు, భాస్కర్, జగదీష్, సుధాకర్, అల్లా వుద్దీన్, నిర్వాహకులు వీరాంజనేయులు, సుధాకర్ నాయక్, వెంకటరమణ, ల క్ష్మీదేవి, వినోద్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, ప్రతాప్, లక్ష్మన్న నాయక్, రెడ్డప్ప, ప్రజ లు పాల్గొన్నారు.

## క్రీస్తు జీవన గమనం నేటికి అందరికి ఆచరణీయం

వీరబల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త:



క్రీస్తు జీవన గమనం నేటికి అందరికి ఆచరణీ యమని వితర్డియెస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదిన్నాని పురస్కరిం చుకొని వితర్డియెస్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చర్చిలో కేక్ కోసి పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీస్తు సందేశాన్ని అర్థం చే సుకొని అంతా ఐకమత్యంతో మెలుగుతు ఎదుటివారిని క్షమించే గుణాన్ని అల వర్చుకోవాలని తెలిపారు. క్రీస్తు మార్గంలో నడుస్తు సాటి మనిషికి మేలు చేయ డమే అందరి ముందున్న కర్తవ్యమని తెలిపారు.ఫాస్టర్ ఏసుపాదం మాట్లాడు తు ఈ క్రిసమస్ పండుగ అందరికీ శాంతిని ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా మన్నారు. ప్రభువైన యేసుక్రీస్తుబోధనలు అందరికి శాంతి, శ్రేయస్సుకు మా ర్గం చూపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోయల్, క్రైస్తవ సోదరీ, సోదరమనులు పాల్గొన్నారు.

## మాజీప్రధాని వాజ్‌పేయి 100వ జయంతి

మైదుకూరు,డిసెంబర్ 25, ప్రభాతవార్త:



పట్టణములోని 89వ బూతు లో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సం దర్భంగా ఆయన పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అ సెంబ్లీ కన్వీనర్ మాచనూరు సు బ్బారాయుడు ఆధ్వర్యములో బూతు కమిటీ సభ్యులు హాజరు అయ్యారు. సీనియర్ బిజెపి నాయకులు ఏ.వి సుబ్బన్న మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజ్ పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా దేశానికి వాజ్ పేయి చేసిన సేవలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, సుబ్బారా యుడు, బేల్దారి శ్రీను,అనంద్, మైదుకూరు పట్టణ అధ్యక్షులు ఆర్.రామ కృష్ణ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

వాల్మీకిపురం డిసెంబర్ 25 ప్రభాతవార్త ః
వాల్మీకిపురం మండలం వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ పండుగ వేడుకలను క్రైస్తవులు ఎంతో ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని సి.ఎస్.ఐ చర్చి నందు ప్రత్యేక అలంకరణలు చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హించి, కేకు కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ మేరీ క్రిస్మ స్ పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం చర్చి ఎదుట నిరుపేదలకు దాన ధర్మాది కార్యక్రమాలతో పాటుగా అన్నవితరణ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే మండలం వ్యాప్తంగా ప్రార్థనా మందిరాలలో పండుగ వేడుకలు ఎంతో గొప్పగా జరుపుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక చర్చి కమిటీ సెక్రటరీ జోసెఫ్, సభ్యులు ప్రభుచరణ్, రవి, అనంద్, క్రైస్తవులు పాల్గొన్నారు.



# పంటలు ఇంటికి చేరుతాయో లేదో అని రైతుల్లో ఆందోళన




**మైదుకూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
మండలంలోని అనేక గ్రామాలలో వరి,మినుము ఉల్లి,తదితర పంటలు వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన, భయంతో ఉన్నారు వరి పంట కోత దశకు వచ్చిన ఇంటికి చేరేంత వరకు ఏమి జరుగుతుందో అని రైతులు ఆందోళనలో ఉన్నారు. పెట్టుబడులు పెట్టి చేతికి పంట దిగుబడి ఆశించి చేతికి డబ్బులు వస్తాయని ఆశించిన రైతుకు నిరాశ కనబడుతుంది కొన్ని రోజులుగా మబ్బులు, గాలిలో తేమశాతం, వర్షం పడటం వల్ల చేతికొచ్చిన వరి పంట కింద పడడం తేమ శాతం ఎక్కువ ఉండడంతో వడ్ల గింజలకు గిరాగి తగ్గడం, మినుము పంట ఆశాజనకంగా పంట దిగుబడి వచ్చిన వర్షాలు పడడంతో పూర్తిగా కొన్నిచోట్ల మినుము పంట దెబ్బతినడం రైతుల్లో ఆందోళన, చెందుతున్నారు. మంగళవారం సాయంత్రం మబ్బులు కమ్ముకొని అక్కడక్కడ తుంపర్లు మొదలు కావడంతో ఇంకా ఆందోళన చెందుతున్నారు. ఈసారి సంక్రాంతికి పంట ఇంటికి చేరుతుందో లేదో అనే ఆలోచన కన్నా పెట్టుబడి పెట్టి, కుటుంబ మంతా కష్టార్జితం, కొందరు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టడం,పంట చేతికొస్తే ఎంతో కొంత అప్పులు తీర్చుకొని పండుగ చేసుకునే ఆలోచనలో ఉన్న తీరా నిరాసే మిగిల్చేలా కనిపిస్తుంది.కెసి కెనాల్ కింద పెద్ద మొత్తంలో వరి పంట పూర్తిస్థాయిలో కోత దశకు వచ్చాయి రైతులు వాయుగుండం రూపంలో ప్రతిరోజు వాతావరణ శాఖ హెచ్చరికలతో కొంత ఆలోచనలలో ఉండి వరి కోతలు చేపట్టకపోవడం. ఎండలు ఆశించినంతగా రాకపోవడం చాలావరకు వరి కోతలు నిలుపుదల చేశారు.కానీ ఇంకా కొద్ది రోజులు వాతావరణంలో మార్పులు రాకపోతే ఆగాల్సి రావచ్చు.ఇలాగే వర్షాలు అధిక సంఖ్యలో వస్తే పంట చాలా వరకు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళనలో ఉన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**పులివెందుల రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :**
పులివెందుల శిల్పారామంలో బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏంజెల్ ఫాషన్స్, యాష్ టాటూ స్టూడియో మరియు మెన్స్ బ్రాండ్స్ సౌజన్యంతో స్థానిక విజయవాడ ఎక్సలెంట్ ఇనిస్టిట్యూట్ వారి నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్, కరెస్పాండెంట్ గీత, చిట్టి, చందన డ్యాన్స్ మాస్టర్ల అధ్వర్యంలో చిన్నారులచే క్రిస్మస్ పాటలకు, సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చలి రాతిరి ఎదురు చూసే తూరుపేమో చుక్క చూపే గొల్లలేమో పరుగునొచ్చె దూతలేమో పొగడ వచ్చె పుట్టాడు పుట్టాడురో రారాజు మెస్సయ్యా పుట్టాడురో మన కోసం, ఇళ్లలోన పండుగంట కళ్లలోన కాంతులంట ఎందుకో ఎందుకే కోయిలా చెప్పవే చెప్పవే కోయిలా, యేసు రక్తము రక్తము,యేసువై కొండదువెన్, గోదారి గట్టు మీద రామ సిలకవే తదితర క్రిస్మస్ పాటలకు మరియు సినిమా పాటలకు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆర్ సి ఎం చర్చి ఫాధర్ ఆరోగ్యస్వామి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గీత, నృత్య శిక్షకుడు చిట్టి, చందన, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కమలాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
కమలాపురం మండల పరిధిలోని పలు చర్చీలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం క్రీస్తు జయంతి సందర్భంగా స్థానిక సీఎస్ఐ టౌన్ చర్చీ మరియు మండలంలో పలు చర్చీలను రంగు రంగు విద్యుత్తు దీపాలతో అలంకరించారు. క్రీస్తు జయంతి సందర్భంగా సీఎస్ఐ టౌన్ చర్చీ నందు పాస్టర్ సామ్యూల్ బాబు మరియు ఇతర చర్చీ పాస్టర్లు ఆరాధన నిర్వహించారు. క్రీస్తు పాపుల రక్షణ కోసం ఈ లోకానికి వచ్చారని మనిషి రూపంలో పుట్టిన ఆ మనుషులను రక్షించేందుకు తన ప్రాణాలు అర్పించాడని తెలిపారు. ప్రపంచానికి ప్రేమ, దయా కరుణను సాటి మనిషిపై ఎలా మసులుకోవాలో నేర్పిన వ్యక్తి ఏసుక్రీస్తు అన్నారు. పిల్లలు కూడా బాల్యం నుంచి సృష్టికర్త అయినటువంటి ఏసుప్రభువును జ్ఞాపకం చేసుకుంటూ ఏసుక్రీస్తు చెప్పిన మాటలను, మార్గంను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. రాత్రికి సీఎస్ఐ టౌన్ చర్చీ నందు క్రీస్తు పుట్టుక నాటకం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ టౌన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా కేకులు పంపిణీ



**యర్రగుంట్ల డిసెంబర్ 25 ప్రభాత వార్త**
జమ్మలమడుగు నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరీ సోదరులకు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టీడీపీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డిలు క్రిస్మస్‌ను ఆనందంగా జరుపుకోవాలని తెలియజేశారు. ఏసుక్రీస్తు యొక్క ప్రేమ కరుణ జాలి దయాగుణం ప్రజలు కలిగే ఉండాలని వారు తెలిపారు. ఈ క్రిస్మస్ సందర్భంగా ఎర్రగుంట్ల టౌన్‌లో ఉన్నటువంటి అన్ని చర్చిలకు కేకులు పంపిణీ చేశారు. ఈ కేకుల పంపిణీ కార్యక్రమంలో ఒకటవ వార్డు ఇన్చార్జి ఇల్లూరు ప్రభుదానం, ఇల్లూరు యెహెజ్కేల్ (నాగ ), పెద్ద సెట్, మేకల రాజశేఖర్ రెడ్డి, సంజీవరెడ్డి, వీర వెంకటేష్, విజయేంద్ర, నాగభూషణం, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ప్రత్యేక ప్రార్థనలు



**కమలాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గన్నెపాటి మల్లేష్ బుధవారం క్రీస్తు జయంతి సందర్భంగా గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు చదిపిరాళ్ల చర్చీ నందు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఆయన రాక సందర్భంగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏసు క్రీస్తు చూపిన శాంతి మార్గంలో నడవాలని ప్రేమ దయ దానగుణం కలిగి ఉండాలని తెలిపారు. శత్రువునైన ప్రేమించాలన్న గొప్ప మహోన్నతుడైన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చాలా సంతోషంగా ఉందని క్రీస్తు ఆశీస్సులు మీ అందరిపై ఉండాలని ఆయన కోరారు. అనంతరం సంఘ పెద్దలు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. బాబు, కులగురి శ్రీనివాసులు, బాబురావు, సుధాకర్, చిన్నయ్య, ప్రభాకర్, మనోహర్, సునీల్ పాల్గొన్నారు.

## వాజ్‌పేయి శతజయంతి వేడుకలు



**సిద్దవటం, డిసెంబరు 25, ప్రభాతవార్త:**
సిద్దవటంలో భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ ప్రధాని కీ.శే. భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా సిద్దవటంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అమర్‌నాథ్ శర్మ మాట్లాడుతూ దేశగతిని మార్చిన వాజ్‌పేయి దూరదృష్టి కారణంగానే నేడు మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నది. సగర్వంగా తలెత్తుకు నిలబడుతున్నది. దేశం గురించి ఆయన ఆలోచించే తీరు విలక్షణమైందని దానికి ఆధునికతను సాంకేతికత జోడించాలని సూచించినప్పుడు సంస్కరణల గురించి ప్రతిపాదనలు చేసినప్పుడు ఆయన స్పందించిన తీరు ఎన్నటికీ మరువలేనిది. భారతదేశ ముద్దుబిడ్డ అటల్‌జీకి ఘన నివాళి అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కాకర్ల భాస్కర్‌రెడ్డి, గౌరవ సలహాదారుడు డా.ఎంవీ సుబ్బారెడ్డి, ఆనందమోహన్, ప్రధాన కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, కిషన్ మోర్చా అధ్యక్షుడు రాజారెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### అభిమాన నాయకుడి కోసం

# ఉరకలేసిన ఉత్సాహం

దారి పొడవునా జననేతకు జననీరాజనం

జన సంద్రోహంగా మారిన తాతిరెడ్డి పల్లి గ్రామం

కోదండరామ స్వామి పట్టు వస్త్రాలు

**పులివెందుల, డిసెంబరు 25, ప్రభాతవార్త :**
తమ అభిమాన నాయకుడు తమ గ్రామం గుండా వెళ్తున్నాడన్న విషయం తెలుసుకుని దారి పొడుగునా గంటలపాటు ఎదురుచూస్తూ అభిమాన నాయకుడు కనిపించగానే వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలేసింది. నాలుగు రోజుల వైఎస్సార్ జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు బుధవారం పలు కార్యక్రమాల్లో మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చ నందు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న అనంతరం లింగాల మండలం తాతిరెడ్డి పల్లిలో కోదండ రాముడి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొనడానికి బయలు దేరిన సమయంలో దారి పొడవునా తమ అభిమాన నాయకుడిని చూడటానికి వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి బ్రహ్మరథం పట్టారు. తన కోసం వచ్చిన ప్రజలను, వైసీపీ శ్రేణులను ఆయన అప్యాయంగా పలకరిస్తూ వారితో సెల్ఫీలు దిగుతూ, పెద్ద వారి క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. లింగాల మండలం తాతి రెడ్డి పల్లి కి చేరుకుని నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయం ప్రారంభ వేడుకల్లో పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు అర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాతిరెడ్డి పల్లె గ్రామానికి జగన్ మోహన్ రెడ్డి విచ్చేయుచున్నాడు అన్న సమాచారం తెలియడంతో పెద్ద ఎత్తున చుట్టుపక్కల గ్రామాల నుంచి, సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి రావడంతో గ్రామమంతా జన సందోహంతో నిండిపోయింది. ఆలయ ప్రారంభం వేడుకల్లో పాల్గొన్న అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి వచ్చి పులివెందుల లోని తన స్వగృహానికి జగన్ వెళ్లారు. ఇంటినందు వై.ఎస్. కుటుంబ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. నేడు వైఎస్ఆర్ క్యాంపు కార్యాలయం నందు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలతో మమేకం కానున్నారు.



## గౌస్ బాషాను అభినందించిన ముఖ్యమంత్రి

**పులివెందుల రూరల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :**
పులివెందులకు చెందిన షేక్ గౌస్ బాషాను ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు అభినందించారు. 2019 నుండి చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసే వరకు గౌస్ బాషా తల నీలాలు పెంచుకుంటూ పాదాలకు చెప్పులు వేసుకోకుండా గత ఐదు సంవత్సరాల నుండి పట్టుదల దీక్షతో ఉన్నాడు. 2024లో తిరిగి మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి చొరవతో బుధవారం విజయవాడలో ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిశారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కఠోర దీక్ష, పట్టుదలతో ఉన్న గౌస్ బాషాను అభినందించారు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా కాని అండగా ఉంటానని మాట ఇచ్చారు.



## ఘనంగా వాజ్‌పేయ్ జయంతి వేడుకలు



**రాజంపేట అర్బన్,డిశంబరు 25 ప్రభాతవార్త :**
దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రపంచ రాజకీయాల్లోనే మహోన్నత నేత అని బిజెపి, జనసేన, టిడిపి నేతలు పేర్కొన్నారు. వాజ్‌పేయి జయంతి వేడుకలు రాజంపేటలో బుధవారం ఘనంగా జరిగాయి. కూటమినేతలు ఘన నివాళులు అర్పించారు. జోహార్ వాజ్‌పేయి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నాగోతు రమేష్ నాయుడు, శ్రీనివాస్ రాజు, పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించిన మహోన్నతుడు, ఒక్క ఓటుతో ప్రదాని పదవి వదులుకున్న నీతి వంతుడు, హిందిలో ఐక్యరాజ్య సమితి వేదిక మీద ఉపన్యసించిన భాషాబిమాని అని కొనియాడారు.లాహోర్ బస్సు యాత్ర, పోక్రాన్ అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధం ద్వారా శత్రువుకి స్నేహం, శక్తి రెండు రుచి చూపిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్ రాజు, నాగేశ్వర రావు, కృష్ణ యాదవ్, మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సబీర్ అహ్మద్, హిమగిరి, టీడీపి మండల అధ్యక్షుడు సుబ్బనర్సయ్య, కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమోళి, సమ్మెట శివప్రసాద్, చంద్ర శేఖర్ రాజు, వేల్పుల రమణ, సునీత నారాయణ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో వైభవంగా క్రిస్మస్ వేడుకలు

### జేసిఎం చర్చిలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మదనపల్లె, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**
క్రిస్మస్ వేడుకలను బుధవారం పట్టణంలో వైభవంగా నిర్వహించారు. సిఎస్ఐ జేసిఎం చర్చి, ఆరోగ్యవరంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. వివిధ పార్టీల నాయకులు ఆరోగ్యవరం, జేసిఎం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. జేసిఎం చర్చిలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొని క్రైస్తవులకు ప్రత్యేక సందేశాన్ని ఇచ్చారు. క్రైస్తవులకు క్రిస్మస్ జన్మదినం ఎంతో పవిత్రమైందన్నారు. ఈ రోజును జరిగే క్రిస్మస్ వేడుకలను అందరూ కలసిమెలసిగా జరుపుకొని అనునిత్యం క్రైస్తవ సేవలో తరించడం సంతోషమన్నారు. క్రైస్తవ ప్రార్థనలు జరిపి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కొనియాడారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులుకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గతంలో నియోజకవర్గ ప్రజలకు క్రిస్టియన్ మిషనరీల ద్వారా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు క్రైస్తవ సోదరు పుష్పగుచ్ఛం అందచేసి శాలువతో సన్మానించారు. అనంతరం చర్చిఫాదర్, క్రైస్తవ సోదరులు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇతర రాజకీయ పార్టీల నాయకులు జేసిఎం చర్చిలో పాల్గొని ప్రార్థనలు చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యవరంలో పార్థనలు చేశారు. చర్చిలన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలను జరిపారు. ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు పండుగను ఘనంగా నిర్వహించారు.

## పిల్లలకు దుప్పట్లు పంపిణీ



**రాజంపేట అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**
రాజంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పిల్లలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. లయన్ విజయ్ కుమార్ రాజు వారి తల్లిదండ్రుల కొండూరు రెడ్డి రాజు కొండూరు ధనలక్ష్మి జ్ఞాపకార్థం పాత బస్టాండ్ లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. బాలసదన్ లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరసింహరాజు, జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు ,క్లబ్బు ఉపాధ్యక్షులు మలిశెట్టి సుబ్బరాయుడు, రీజియన్ చైర్మన్ బాబు వెంకటరమణ, జోన్ చైర్మన్ వై. సుబ్రహ్మణ్యం రాజు, సీనియర్ లైన్స్ క్లబ్ నాయకులు టి.లక్ష్మీనారాయణ మద్దిపట్ల రామకృష్ణ నాయుడు, పి.నాగేశ్వరరావు, నాసరుద్దీన్, క్లబ్ కోశాధికారి నరసింహ, ఎల్ఐసి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## ఘనంగా సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు



**మైదుకూరు,డిసెంబర్ 25, ప్రభాతవార్త:**
మైదుకూరు సిఎస్ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు, కడప రోడ్డు సిఎస్ఐ, బద్వేల్ రోడ్డు ఆర్.సి.యం ప్రార్థన మందిరాలను సర్వాంగ సుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. మంగళవారం రాత్రి 9 గంటల నుంచి 12 గంటలకు పలు కార్యక్రమాలు,సామూహిక ప్రార్థనలు చేపట్టారు.ప్రత్యేక ప్రార్థనలతో రోజుని ప్రారంభించారు.పండగ వేళ చర్చిలు యేసు నామస్మరణతో క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా విద్యుద్దీప కాంతులతో చర్చి పరిసరాలు ధగధగలాడాయి. క్రీస్తు ఆరాధనలు, పాటలు, దేవుని వాక్యాల ఆలాపనలతో ప్రార్థనా చేశారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని సీఎస్ఐ చర్చి పాస్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

## రాజంపేటలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రాజంపేట అర్బన్, డిసెంబర్ 25 ప్రభాతవార్త**
రాజంపేట పట్టణంలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. రైల్వే స్టేషన్ రోడ్‌లోని క్రైస్ట్ చర్చిలోనూ, ఎగువగడ్డ వీధిలోని చర్చిలోనూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా చర్చలకు రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించారు. ఫాదర్లు భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు పేదలకు దానం చేశారు.



## పిల్లలు తల్లిదండ్రుల్లో ఎవరి పోషణలో వుండాలో పిల్లల ఇష్టాలు ప్రాతిపదిక కాదు

### (ముంబై హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ స్పష్టీకరణ)

**బద్వేలు లీగల్, డిశంబరు 25 ప్రభాతవార్త :**
అమ్మాయి లేదా అబ్బాయి తల్లిదండ్రులలో ఏ ఒక్కరి సంరక్షణలోనే వుండడానికి ఇష్టపడుతున్నారనే ఒకే ఒక్క కారణంతో వారిని ఎవరి కస్టడీలో వుంచాలన్న అంశంపై నిర్ణయం తీసుకోవడం కుదరదని ముంబై హైకోర్టు ఔరంగాబాద్ ధర్మాసనం తేల్చి చెప్పింది. వివరాలలోకి వెళితే... తాము తల్లిదండ్రులలో ఎవరి వద్ద వుండాలన్న అంశాన్ని పిల్లల ఇష్టానికి వదిలిపెట్టలేమని, లేత వయసు, అమాయకత్వం కారణంగా తమ ఇష్టా ఇష్టాలపై వారికి ఎవరైనా అలా తర్ఫీదు ఇచ్చే ఆస్కారం కూడా వుండవచ్చునని న్యాయస్థానం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఓ కేసులో ఇద్దరు మైనరు బాలలను తల్లి కస్టడీకి అప్పగిస్తూ ఔరంగాబాద్ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను సమర్థిస్తూ హైకోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఈ వ్యాజ్యములో పిల్లలు తండ్రి వద్దనే వుంటూ వచ్చారు. పిల్లలు తన వద్ద వుండడానికి ఇష్టపడుతున్నారని తండ్రి చేసిన వాదనను హైకోర్టు అంగీకరించలేదు. వారి కస్టడీని నిర్ణయించే విషయములో కేవలం ఆ మైనరు పిల్లల ఇష్టాన్ని పరిగణన లోనికి తీసుకోవడం కుదరదని, తమ సంక్షేమానికి ఏది మంచిదో, ఏది చెడ్డదో అనే అంశంపై లేత వయసులోని పిల్లలకు అవగాహన వుండే అవకాశం లేదు. కాబట్టి ఇప్పటి వరకూ తాము ఎవరితో వుంటున్నామో వారితోనే కొనసాగేందుకు వారు ఇష్టపడవచ్చు. తల్లిదండ్రులు ఏది చెబితే వారు అలా ప్రభావితులయ్యే అవకాశం వుంది అని హైకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. మరో ముఖ్యమైన విషయం ఏమంటే ఈ దంపతులకే చెందిన మరో కుమార్తె తల్లి వద్ద ఉంటోందని, అందువలన పిల్లలందరూ కలిసి తల్లి వద్ద ఉంటే వారు కలిసి పెరగడానికి అవకాశం వుంటుందని కోర్టు అభిప్రాయపడుతూ బాలికకు తల్లి సంరక్షణ అవసరమని, ఇస్లాం చట్ట ప్రకారం ఏడేళ్ళ లోపు పిల్లలు తల్లి వద్దనే ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా సుస్పష్టం చేస్తూ పిల్లలను తన కస్టడీకే ఇవ్వాలంటూ తండ్రి పెట్టుకున్న పిటీషన్‌ను హైకోర్టు తిరస్కరిస్తూ కొట్టివేసింది. (ఎంఎస్ ఎదిరి హెచ్ఎస్ మొదటి అప్పీలు నెం.1708 ఆఫ్ 2024 విత్ సిఎ/7330/2024 ఇన్ ఎఫ్ఎ/1708/2024)

## పీలేరులో వేడుకగా క్రిస్మస్ సంబరాలు



**పీలేరు, డిసెంబర్ 25 ప్రభాతవార్త :**
పట్టణంలో క్రిస్మస్ సంబరాలను వేడుకగా జరుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం పట్టణంలోని అన్ని క్రైస్తవ చర్చీలు, ప్రార్థనా మందిరాల్లో మంగళవారం రాత్రి నుంచి జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చీల పాస్టర్లు, ప్రార్థన మందిరాల నిర్వాహకులు ఏసుక్రీస్తు జననం గురించి, క్రిస్మస్ పండుగ ప్రాధాన్యత గురించి భక్తులకు వివరించారు. క్రైస్తవ సోదర, సోదరీమణులు తమ పిల్లలతో సహా ఈ ప్రత్యేక ప్రార్థనలకు హాజరై పాస్టర్లు ఇచ్చిన సందేశాలను అత్యంత భక్తి శ్రద్ధలతో విన్నారు. బుధవారం జరిగిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం మధ్యాహ్నం చర్చీలు, ప్రార్థనా మందిరాల్లో ఏర్పాటు చేసుకున్న విందు భోజన కార్యక్రమాల్లో అందరూ పాల్గొన్నారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆర్టీసీ బస్టాండ్ లో వచ్చిన క్రిస్మస్ వేషధారణ, పీలేరు పట్టణంలోని సెయింట్ జాన్స్ పాల్ లూథరన్ చర్చ్ పాస్టర్ సుందర్ రావు, ఇమ్మానుయేలు చర్చిలో పాస్టర్ సిఈ జోసఫ్, ఇతర ప్రార్థన మందిరాల పాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, వారి పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని జీసస్ జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

## 29న ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

**ప్రొద్దుటూరు అర్బన్ , డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 29న ఆదివారం టివిఆర్ హైస్కూల్ సమీపంలో ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తున్నామని భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై.అహ్మర్ బాషా జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురుషులకు 10 కి.మీ., మహిళలకు 10 కిలో మీటర్లు, 20 సం.లోపు బాలురకు 8 కి.మీ., బాలికలకు 6 కి.మీ., 18 సం.లోపు బాలురకు 6 కి.మీ., బాలికలకు 4 కి.మీ., 16 సం.లోపు బాలురకు 2 కి.మీ., బాలికలకు 2 కి.మీ. పోటీలు వుంటాయని వివరించారు. పాల్గొనదలచినవారు వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసిన ఉంటుందని, విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ (దూరపు పరుగు పందెం పోటీలు) పోటీలు 2025 జనవరి 5న పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో జరగనున్నాయని వివరించారు. వివరాలకై 9949686586, 8019880995 ను సంప్రదించాలని సూచించారు.

## మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**సుండుపల్లి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :**
మండలంలోని ముడుంపాడు, పించ నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ క్రిస్మస్ వేడుకల్లో శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తాన్ని చిందించిన లోక రక్షకుడు ఆ ఏసుప్రభు క్రీస్తు జననం గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ నిరంజన్ మాట్లాడుతు విశ్వ మానవాళికి తన ప్రేమను పంచడానికి, పాపులను రక్షించడానికి ఈ లోకానికి యేసుక్రీస్తు వచ్చాడని, ప్రేమ తత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు,ప్రేమ మూర్తి ఏసుక్రీస్తుని,తన బోధనలతో మానవాళిని సన్మార్గంలో నడిపిన దయామయుడు ఏసుక్రీస్తు అనికొనియాడారు. ప్రార్థన అనంతరం క్రిస్మస్ కేకు కట్ చేసి పిల్లలకు పెద్దలకు పంచి పెట్టారు. ఈ ప్రార్థనలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## చిట్వేలిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చిట్వేలి,డిసెంబర్ 25,ప్రభాతవార్త:**
లోక రక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగ వేడుకలను క్రైస్తవ సోదరులు చిట్వేలి లో బుధవారం ఘనంగా నిర్వహించారు.



చిట్వేలి,జెట్టివారి పల్లి తో పాటు మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ఆయా చర్చిమందిరాలను ద్వీప కాంతులతో శోభాయమానంగా అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.దయ,కరుణ, ప్రేమతో ప్రపంచ శాంతికి తన రక్తాన్ని ఏసుప్రభువు ధారపోశారని, వారి బోధనలు ప్రపంచ మానవ శాంతి కి ఎంతో అవసరమని చర్చిఫాస్టర్లు సూచించారు. అంతర కలహాలు మాని ఐకమత్యంతో మెలగాలని సందేశమిచ్చారు. చిన్నపిల్లలు క్రిస్మస్ వేషధారణలు ధరించారు. క్రైస్తవ సోదరులు మిఠాయిలు పంచుకుంటూ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున క్రైస్తవ మతస్థులు పాల్గొన్నారు.